

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

సోమవారం 26-01-2026 పేజీలు : 22




## సింహగిరిపై రథసప్తమి వేడుకలు

3వ పేజీలో

- ఉదయాన్నే సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన అప్పన్న
- గిరిప్రదక్షిణ మార్గాల్లో భక్తుల సందోహం

## గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం




2వ పేజీలో




2వ పేజీలో

## బీచ్‌లో సాంస్కృతిక సంబరాలు

## రిహార్సల్ అదిరింది



- డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్ ముఖ్య అతిథిగా సీపీ శంఖబత్ర బాగ్చి
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలి
- ఆపరేషన్ ఫైటింగ్ ఫిట్' కార్యక్రమం కింద ప్రత్యేక చర్యలు

3వ పేజీలో

### విశాఖ కేంద్ర కారాగారంలో

## జైళ్ల శాఖ జాతీయ సదస్సులు



2లో

- జైలు శాఖ ఐ జి డా. ఇండ్ల శ్రీనివాసరావు
- ఈనెల 28, 29, ల లో దేశంలోని అన్ని రాష్ట్రాల జైళ్ల ఉన్నతాధికారులు హాజరు
- ముఖ్య అతిథులుగా యూనియన్ మినిస్టర్ బండి సంజయ్,హోం మంత్రి అనిత

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం..

- నేడే గణతంత్ర దినోత్సవ వేడుకలు
- పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా వేడుకల నిర్వహణ
- పతకావిష్కరణ చేయనున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్
- వివిధ పథకాల కింద నగదు ప్రోత్సాహకాలు అందజేత
- అభివృద్ధి ,సంక్షేమ పథకాల ఫలితాలను తెలిపే స్టాల్స్ ఏర్పాటు
- విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

విశాఖ జిల్లా అధికార యంత్రాంగం గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీస్ పరేడ్ మైదానంలో ఈనెల 26న సోమవారం ఈ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పతకావిష్కరణ చేయనున్నారు. ఈ సందర్భంగా వివిధ పథకాల కింద కలెక్టర్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్నారు. సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు వివరిస్తూ స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నారు.జిల్లాలోని పలు పాఠశాల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పలు పలు దఫాలుగా సమావేశంలో నిర్వహించడంతోపాటు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను, సాధించిన ఫలితాలను తెలియజేసే విధంగా ఎనిమిది విభాగాల ఆధ్వర్యంలో స్టాళ్లు, మరొక ఎనిమిది విభాగాల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించేందుకు చర్యలు తీసుకున్నారు. జెండా వందనం జరిగే మైదానంలో పైలట్ వాహనానికి ట్రయిల్ రన్ నిర్వహించి సిద్దం చేశారు. గౌరవ వందనం సమర్పించేందుకు, పరేడ్ నిర్వహించేందుకు వీలుగా వివిధ రక్షణ బృందాల సభ్యులకు శిక్షణ అందజేశారు. ఎనిమిది పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని చాటుతూ నృత్యాలు చేసేందుకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. పరేడ్ నిర్వహణకు, ఇతర కార్యకాలపాలకు ఎలాంటి ఇబ్బందులు మైదానంలో రోలింగ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. బ్యారెక్స్ ప్రాంగణంలోని గోడలకు, మెట్లకు జాతీయ జెండా నమూనాలతో కూడిన రంగులు వేశారు. ప్రధాన వేదికను పూలతో సుందరంగా అలంకరించారు.శాంతికి చిహ్నంగా బెలూన్లను సిద్ధం చేశారు.ప్రధాన వేదికకు రెండు వైపులా అతిథులు, సాధారణ పౌరులు ఆశీనులయ్యేందుకు గాను సోఫాలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. కుండీలతో మొక్కలు ఏర్పాటు చేసి వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను వివరిస్తూ డీఆర్డీఏ, జీవీఎంసీ-యూసీడీ, సమగ్ర శిక్షా, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు, ఏపీఎంఐపీ, డ్వామా, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కింద 13,113 మందికి రూ.809.15 కోట్ల నగదు ప్రోత్సాహకాలను కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధిత పత్రాలను సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు చెందిన 440 మంది సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ విశాఖ లక్ష్యాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధి, శాఖాపరమైన కార్యకలాలను మేళవిస్తూ వీఎంఆర్డీఏ, దీపం పథకం ఫలాలను వివరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ విభాగం, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, మన ఇల్లు, మన గౌరవం పేరుతో గృహ నిర్మాణ శాఖ, ఐటీ కంపెనీల రాక, కేటాయింపులను వివరిస్తూ ఏపీఐఐసీ, మహిళా సాధికారతను ప్రతిబింబిస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్య విలువలతో అభివృద్ధి.. సమగ్రాభివృద్ధి నినాదంతో సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖలు శకటాలను ప్రదర్శించనున్నాయి. ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# బీచ్ లో సంస్కృతిక సంబరాలు

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

విశాఖ నగర ప్రతిష్ఠాత్మక సాంస్కృతిక పండుగ విశాఖ ఉత్సవ్ రెండవ రోజు ఘనంగా, ఉత్సాహంగా కొనసాగింది. ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నగరవాసులతో పాటు దేశ విదేశాల నుంచి వచ్చిన పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సముద్ర తీరాన్ని ఆనుకుని సాగిన ఉత్సవ కార్యక్రమాలు విశాఖ నగరానికి పండుగ శోభను తీసుకువచ్చాయి. రెండవ రోజు కార్యక్రమాల్లో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొని కళాకారులను అభినందించారు. అలాగే విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ప్రత్యేక అతిథిగా హాజరై ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. విశాఖ ఉత్సవ్ నగర సంస్కృతి, సంప్రదాయాలు, కళారూపాలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. సాయంత్రం నుంచి ఆర్‌కే బీచ్ ప్రాంతం మొత్తం ఉత్సవ వాతావరణంతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విశాఖవాసులు, పర్యాటకులతో బీచ్ రోడ్డు, పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. కుటుంబ సమేతంగా వచ్చిన ప్రజలు కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు.ప్రధాన వేదికపై నిర్వహించిన నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, జానపద కళారూపాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. సంప్రదాయ నృత్యాలు, ఆధునిక సంగీత కార్యక్రమాలు సమన్వయంగా సాగుతూ విశాఖ ఉత్సవ్ ప్రత్యేకతను చాటాయి. కళాకారుల ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి పెద్దఎత్తున ప్రశంసలు లభించాయి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో గోకుల్ పార్కులో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయగా, అక్కడ జరిగిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక ప్రతిభకు ఇలాంటి వేదికలు అవసరమని కళాకారులు ఆనందం వ్యక్తం చేశారు.సందర్శకుల సౌకర్యార్థం నగర యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. విశాఖ ఉత్సవ్ రెండవ రోజు విజయవంతంగా ముగియడంతో,మిగిలిన రోజుల్లో మరింత వైభవంగా కొనసాగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# విశాఖ కేంద్ర కారాగారంలో జైళ్లశాఖ జాతీయ సదస్సులు

- జైలు శాఖ ఐ జి డా. ఇండ్ల శ్రీనివాసరావు
- ఈనెల 28, 29, ల లో దేశంలోని అన్ని రాష్ట్రాల జైళ్ల ఉన్నతాధికారులు హాజరు
- ముఖ్య అతిథులుగా యూనియన్ మినిస్టర్ బండి సంజయ్, హోం మంత్రి అనిత



**ఆరిలోవ, జనవరి 25, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైళ్ళ శాఖ జాతీయ స్థాయి తొమ్మిదవ కాన్ఫరెన్స్ లకు విశాఖ వేదిక కాబోతోంది.ఈనెల 28,29 తేదీలలో రిషికొండ సాయి ప్రియ రిసార్ట్స్ లో ఈ నేషనల్ కాన్ఫరెన్స్ లు జరగనున్నట్లు ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఐజి డా. ఇండ్ల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా మొదటి రోజు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హోం ఎఫైర్స్ ఆఫ్ ఇండియా బండి సంజయ్ కుమార్ హాజరవుతారన్నారు. రెండవ రోజు ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నట్లు తెలియజేశారు. జైళ్ళ అడ్మినిస్ట్రేషన్, నూతన సంస్కరణలు, ఖైదీల సంక్షేమం మొదలైన అంశములపై ఈ నేషనల్ కాన్ఫరెన్స్ లలో చర్చిస్తారన్నారు. ఈ సమావేశాలకు 75 మంది జైళ్ల శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. డిజీ, ఐజీ, డిఐజి స్థాయి అధికారులు హాజరవుతారని ఆయన తెలియజేశారు.దీనితో ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. జైళ్ళ శాఖలలో తీసుకోవలసిన సంస్కరణలు,వివిధ రాష్ట్రాల జైళ్ల అధిపతులు ఆలోచనలు, వారి అనుభవాలను ఈ సదస్సులో తెలుసుకొనేందుకు మంచి వేదికగా ఈ సదస్సు నిలుస్తుందని పేర్కొన్నారు.

# జనవరి 27 న ఉచిత వైద్య శిబిరం

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఉచిత వైద్య శిబిరం జనవరి 27 న విశాఖపట్నంలోని సీతమ్మధారలో ఉన్న లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్? నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందిని మేనేజింగ్ ట్రస్టీ, లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రొఫెసర్ వెలగపూడి ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన ఆర్థోపెడిస్టులు, యూరాలజిస్టులు, ఆప్తాల్మాలజిస్టులు, గైనకాలజిస్టులు మరియు జనరల్ సర్జన్ల పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. యముకలు మరియు కీళ్ళ సమస్యలు; పురుషులు మరియు మహిళల్లోని మూత్రపిండాలు, మూత్రనాళం, మూత్రాశయం వంటి మూత్ర వ్యవస్థ యూ రినరీ ట్రాక్టర్ సమస్యలు కంటిచూపు సమస్యలు మరియు స్రీలకు తరచుగా ఎదురయ్యే అన్ని రకముల సమస్యలకు 27 వ తారీఖున జరిగే ఉచిత వైద్య శిబిరం లో అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు మరియు నివారణ సూచనలు అందించడం జరుగుతుంది. దీర్ఘకాలికంగా పైన చెప్పిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు కూడా ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మా అనుభవజ్ఞులైన వైద్యుల సలహా తీసుకోని మీ ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చాన్నారు.

# ఆటో నుండి జారిపడి మహిళ మృతి



**పద్మనాభం, జనవరి 25, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అన్నం పేట గ్రామంలో నక్క వారి కల్లాల దగ్గర నివాసం ఉంటున్న కొల్లు రవణమ్మ (32) అనే మహిళ ఆటో నుండి జారిపడి ప్రమాదవశాత్తు మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లు రవణమ్మ ఆదివారం ఉదయం 11:15 గంటల సమయంలో రేవిడి ఆర్ కె లే అవుట్ నుండి తగరపువలస వెళ్లడం కోసం ఆటో ఎక్కింది. ఆటోలో ప్రయాణం చేస్తున్న సమయంలో మజ్జివలస చెరువు సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో నుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందింది. తన భర్త అయినటువంటి కొల్లు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పద్మనాభం పోలీసులు తెలిపారు.ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో తగరపువలస మార్కెట్ కు వెళ్తానని తనకు చెప్పిందని, ఆటో డ్రైవర్ గడదీసి అప్పలస్వామి తన ఆటోను అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వలనే తన భార్య ఆటో నుండి జారిపడి మృతి చెందినట్లు రవణమ్మ భర్త ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి ఎస్ఐ సూర్యనారాయణ దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు మాంసం దుకాణాలకు సెలవు

## జీవిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని మాంసం దుఖాణాలకు నేడు గణతంత్ర దినోత్సవం జాతీయ పండుగ సందర్భంగా మాంసం , చికెన్, చేపలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించినట్టు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలో వేటమాసం, కోడి మాంసం, చేపలు, రొయ్యలు అమ్మకాలు నిషేధిస్తున్నట్టు తెలిపారు. సంబంధిత దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని, సంబంధిత దుఖాణాలు, జంతు వధశాలలు మూసివేయాలని, అతిక్రమించి మాంసపు దుకాణదారులు ఎవరైనా తమ దుకాణాలను తెరిచి మాంసము, చేపలు, రొయ్యలు విక్రయించినా , జంతు వధ శాలలు తెరిచిన యెడల జీవీఎంసీ కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని ప్రధాన వైద్యాధికారి తెలియజేశారు.

## ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

- పుష్పగుచ్ఛం అందజేసిన కాకి గంగరాజు



**ఆరిలోవ, జనవరి 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కమిటీ ప్రమాణ స్వీకారానికి విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు ఆరిలోవ 11వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు ) ఆధ్వర్యంలో అధ్యక్షులు ముగడ రాజారావు, రాగతి అచ్యుత్ రావు నేతృత్యంలో అధిక సంఖ్యలో భారీ ర్యాలీగా జిల్లా పార్టీ కార్యాలయమునకు వెళ్లి అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ కి, కార్యదర్శి నోడగల కృష్ణ కి, సహచర కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడి సత్యం, 11వ వార్డు నాయకులు పేపర్ నాయుడు,సిహెచ్. ఆదినారాయణ రాజు, కడుపుట్ల చిన్నారావు, బోయ శ్రీను, రంగాల మంగరాజు, కొల్లి ఎర్రాజీరావు, కిషోర్, బోద లక్ష్మణరావు, లింగబోతు అప్పారావు, ప్రేమ్ కుమార్, పిట్ట అప్పారావు, కనకలబం నాయుడు, పిట్టా దేవుడు, బాబావల్లి, ఫిరోజ్, లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు, మహిళా నాయకురాలు రావాడ జయ, సీత తదితరులు పాల్గొన్నారు,

## 12 వ వార్డు నుంచి తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

- జెండా ఊపి ప్రారంభించిన ఒమ్మి



**ఆరిలోవ, జనవరి 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నూతన కమిటీ, అధ్యక్షులుగా చోడే వెంకట పట్టాభిరామ్, మరియు నూతన కమిటీ ప్రమాణస్వీకారం నకు జీవీఎంసీ 12 వ వార్డు తోటగరువు వార్డు టిడిపి కార్యాలయం నుంచి సుమారు రెండు వందల బైకులతోర్యాలీ కి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు జెండా ఊపి ప్రారంభిచారు. ఈ ర్యాలీ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు,వార్డు ఇంచార్జి గాడి సత్యం, వార్డు నుండి నూతంగా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రమాణస్వీకారం చేస్తున్న ఒమ్మి పోలరావు, సెక్రటరీ, పోతినా భరత్, యువత అధ్యక్షులు లాయర్ కృష్ణ,బీసీ సెల్ పరదేశీ ఆనంద్, ఇల్లా లక్ష్మి, రాపర్తి గణపతి, కంతు బుక్త శ్రీను, కాయత గోవింద్, సర్వసిద్ధి గోపి, బిసపు కనకరాజు, మక్కా దామోదర్, దువ్వి సంతోష్, ఒమ్మి మోహన్,దువ్వి తాతరావు. నమ్మి గణేష్, రమేష్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

## నేడు జీవీఎంసీలో పిజిఆర్‌ఎస్ రద్దు

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం అయినందున జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమం రద్దు చేస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో ఆదివారం తెలియజేశారు. జివిఎంసిలో ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో సోమవారం ప్రభుత్వ సెలవు దినం కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమం రద్దు చేయడంతో నగర ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించబడవని కమిషనర్ తెలియజేశారు.

# పెరేడ్ గ్రౌండ్ లో రిహార్సల్స్ అదిరింది..

- ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి
- పోలీసు సంక్షేమం కోసం నిరంతరం నా కృషి ఉంటుంది
- "డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్" లో సిపి వెల్లడి



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ప్రస్తుత భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నెగోషియేషన్ స్కిల్స్, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పోలీసులు అవగాహన పెంపొందించుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు.నగర ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి ఆర్మడ్ రిజర్వ్ మైదానంలో "డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్" నిర్వహించారు. ఈ డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్ కు సిపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సిబ్బంది యొక్క సెర్మోనియల్ పెరేడ్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూసంవత్సరం పొడవునా బందోబస్తు విధులు,వీఐపీ విజిట్లు,ఇతర కీలక బాధ్యతలతో బిజీగా ఉండే సిబ్బందికి, ఈ12 రోజులు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి, వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవడానికి వినియోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో భాగంగా పీటీ, యోగా, లాఠీ డ్రిల్,ఆయుధాలను విప్పడం, అమర్చడం, వీఐపీ సెక్యూరిటీ, యాక్సెస్ కంట్రోల్, రోడ్ ఓపెనింగ్ డ్యూటీ వంటి అంశాలపై సిబ్బందికి సమగ్రంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అధిక బరువుతో బాధపడుతున్న సిబ్బందిని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడానికి 'ఆపరేషన్ ఫైటింగ్ ఫిట్' కార్యక్రమం కింద ప్రత్యేక చర్యలు చేపట్టామని, సరైన ఆహారం,తగిన నిద్ర, క్రమమైన వ్యాయామం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఆకస్మిక గుండెపోటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, వచ్చే నెలలో దేశంలోనే తొలిసారిగా సివిల్, ఏఆర్, హోంగార్డులందరికీ కరోనరీ కాల్షియం స్కోర్ స్కాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో కనకరాజు అనే కానిస్టేబుల్ ఆకస్మికంగా మరణించిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని, గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఏపీ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్-1964 ప్రకారం, సిబ్బంది ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకోరాదని, ఆస్తుల కొనుగోలు లేదా అమ్మకాల విషయమై ముందుగానే అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కుటుంబ లేదా ఆర్థిక సమస్యల కారణంగా ఎవరైనా మానసిక ఒత్తిడికి లోనవుతున్నా లేదా ఆత్మహత్య ఆలోచనలు వచ్చినా మొహమాటం లేకుండా ఉన్నతాధికారులను సంప్రదించాలని, పోలీస్ సిబ్బంది మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం సైకియాట్రిస్ట్ ద్వారా ప్రత్యేక అవగాహనా తరగతులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మద్యం, జూదం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, ఏవైనా ఆర్థిక సమస్యలు ఎదురైతే వెల్ఫేర్ ఫండ్ లేదా కోఆపరేటివ్ సొసైటీలను సంప్రదించాలని సూచించారు.మీకు ఏ సహాయం కావాలన్నా, సమస్య ఉన్నా నా నెంబరు 7995095799 ను సంప్రదించాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం పోలీస్ యంత్రాంగం 24 గంటలు అండగా ఉంటుందని, ఈ వార్షిక డీమొబిలైజేషన్--2026 కార్యక్రమం సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపిందని ఆశిస్తూ, అందరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించి విశాఖ నగర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

# సింహగిరిపై "రథసప్తమి" వేడుకలు..

- కృష్ణపురం గోశాల వద్ద సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- వేదమంత్రాల నడుమ వైభవంగా రథసప్తమి ఉత్సవాలు
- తెల్లవారుజామునే తరలివచ్చిన భక్తజనం
- సూర్యప్రభ వాహనంపై అధిష్ఠించి మాడ వీధులలో ఊరేగింపు





**సింహాచలం, జనవరి 25, మేజర్‌న్యూస్:** సింహగిరి పుణ్యక్షేత్రంలో రథసప్తమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించబడ్డాయి. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారు ఆదివారం సాయంత్రం సూర్యప్రభ వాహనంపై తిరువీధులలో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు.ఆలయ కార్యనిర్వహణాధికారి సుజాత వారి ఆదేశాలతో సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో, స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్, వారి మార్గదర్శకత్వంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు స్వామివారిని కనులవిందుగా అలంకరించారు. విశేష ఆభరణాలు, అపురూపమైన పుష్ప మాలికలతో అలంకృతుడైన స్వామివారి దివ్య మంగళ స్వరూపం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు స్వామివారు తేజోమయమైన సూర్యప్రభ వాహనంపై అధిష్ఠించి మాడ వీధులలో ఊరేగారు.?నాదస్వర విద్వాంసుల మంగళ ధ్వనులు, వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామ స్మరణలతో సింహగిరి మారుమోగింది. కోలాట బృందాల ప్రదర్శనలు, భజన మండళ్ల కోలాహలం మధ్య స్వామివారి తిరువీధి ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది.ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థాన సిబ్బంది తరలివచ్చిన భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొని రథసప్తమి వేడుకలను జయప్రదం చేశారు.మాడ వీధులలో విహరిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సూర్య కిరణాల కాంతిలో మెరిసిపోతున్న సూర్యప్రభ వాహనంపై స్వామివారిని దర్శించుకోవడం పుణ్యప్రదమని భక్తులు భావించారు. ఈ వేడుకను విజయవంతం చేయడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు.

### సూర్యనారాయణ స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు..

కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న సింహగిరి పుణ్యక్షేత్రంలో సూర్యనారాయణ భగవానుని ఆరాధనకు ప్రతీకగా జరుపుకునే పవిత్ర రథసప్తమి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.కృష్ణాపురం గోశాల వద్ద తెల్లవారుజామున 05.30 గంటల నుంచే సూర్యనారాయణ స్వామివారి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. రథసప్తమి పర్వదినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శన భాగ్యం పొందారు. గోశాల ప్రాంగణం అంతా నామస్మరణలతో మారుమోగింది. రాతి రథంపై స్వామివారి దివ్య దర్శనం ప్రధాన ఆలయంలో ఉదయాన్నే నిత్యారాధనలు అనంతరం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాకారంలోని ప్రాచీన "రాతి రథం" పై వేంచేయించారు. స్థానాచార్యులు శ్రీ రాజగోపాల్ ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాతి రథంపైనే విశేష అభిషేకాలు, అర్చనలు, ఆరాధనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం 10.00 గంటలకు రథంపైనే స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.




## ప్రజాస్వామ్యం మనుగడకు ఓటు కీలకం

**– ఓటు ద్వారానే రాజ్యాధికారం – 6 నెలలకు మించి నివాసం ఉన్నచోటే ఓటు హక్కు : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని, ఆరు నెలలకు మించి నివాసం ఉన్న చోటనే ఓటు నమోదు చేసుకొవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం కలెక్టరు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్లు దినోత్సవం సంధర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రం, మెమెంటో జిల్లాకలెక్టరు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు వాసు, తహశీల్దార్లు, బి.ఎల్.ఒ.లు, ఓటర్లు హాజరయ్యారు.

## చదివిన బడికి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు

**– 3 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు – 1999 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక – అభివృద్ధి పనులను ప్రారంభించిన డిసిఓ జి.గ్రేస్**



**దేవరాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:** విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలన్న తపనతో తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని 1999లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శాశ్వతంగా గుర్తుండిపోయేలా సుమారు 3 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ మేరకు 1999 పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కోఆర్డినేటర్ జి. గ్రేస్ పాఠశాలలో ఆ విద్యార్థులు మూడు లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ ప్లాట్ పాం, సాంస్కృతిక కళావేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు రోజంతా ఆటపాటలతో కేరింతలు కొట్టారు. డి సి ఓ గ్రేస్ తో పాటు ఎస్ ఎస్ సి బ్యాచ్ కు విద్య నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు నారాయణరావు, రాజశేఖర్, సర్వేశ్వరరావు, నందు, సాగర్, బుచ్చిరాజు, వెంకటరమణ, ఉమామహేశ్వరరావు, బివి ఎన్ మూర్తి ఎం. శ్రీనివాసరావు ఎస్.లక్ష్మణరావులను ఘనంగా సత్కరించారు. కూచిపూడి అవార్డు గ్రహీత ఎస్. ప్రేరణ క్లాసికల్ నృత్యంతో అందరినీ అలరించారు. సీనియర్ పాత్రికేయులు కాటపల్లి అప్పారావు అంబేద్కర్ స్ఫూర్తి గీతం పాడారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్, పీఈటి తరుణ్, తల్లిదండ్రుల విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఉల్లి శ్రీను, జి. టైటాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి లో అక్రమ పశువద చేస్తున్న ముగ్గురు అరెస్టు

**– ఎస్సై పి ప్రసాద్ రావు**



**మునగపాక, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో అక్రమంగా పశువులను కోసి గొడ్డు మాంసం విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో మునగపాక పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పి ప్రసాద్ రావు సిబ్బందితో కలిసి ఆదివారం ఉదయం 05:30 గంటలకు దాడి నిర్వహించారు. ఈ దాడిలో డొక్కా బొంగురాజు (60 సం.), డొక్కా రమణ (35 సం.), పెదపూడి సింహాచలం (70 సం.) అనే ముగ్గురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుండి 59 కిలోల గొడ్డు మాంసం (30 కిలోలు ం 29 కిలోలు) ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరు అనుమతులు లేకుండా ఆవులు/గేదెలు/దూడలను కొనుగోలు చేసి అక్కడే కటింగ్ చేసిమాంసంవిక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై మునగపాక పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.39/2026 గా కేసు నమోదు చేసి, సెక్షన్ 325 దీఙూ,ూ్రా. ప్రోహిబిషన్ అఫ్ కౌ స్లాటర్ అండ్ అనిమల్ ప్రెజర్వేషన్ యాక్ట్ , 1977 సెక్షన్ 5,6 తీ/ష 10, మరియు ప్రెవేంటి ఆన్ అఫ్ క్రల్టీ టు అనిమల్స్ యాక్ట్ , 1960 సెక్షన్ 11(1)(ఎ) కింద చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది. స్వాధీనం చేసుకున్న గొడ్డు మాంసాన్ని మధ్యవర్తుల సమక్షంలో, వెటర్నరీ డాక్టర్ పరిశీలన అనంతరం గొయ్యి తీయించి ఖననం చేయడం జరిగింది. ప్రజలు ఎవరైనా అక్రమంగా పశువుల వధ/మాంసం విక్రయం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై పి.ప్రసాదరావు తెలిపారు.

## పోలీసులు రెవెన్యూ అధికారులు దౌర్జన్యం

**– శివారు రాజన్న వారి కొంపలలో ఉన్న నిర్వహిస్తులపై పోలీసులు రెవెన్యూ అధికారులు దౌర్జన్యం**



**అచ్చుతాపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** రాంబల్లి మండలం కిష్టం పాలెం పంచాయతీ శివారు గ్రామం రాజనవారు కొంపలు నిర్వాస్తులు కోర్కులు పరిష్కారం చేయకుండా రెవెన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం తో ఇల్లులు ఖాళీ చేయాలని దౌర్జన్యంగా ఇల్లులు కొక్లేన్ పడగొట్టడం ప్రయత్నం చేయడం ఇది అన్యాయం నిర్వాస్తులు సమస్యలు పరిష్కారం చేయకుండా కోర్కులు తెలుసుకోకుండా ఈ దారుణానికి రవణ్యా అధికారులు ప్రయత్నం చేయడం సిఐటియు సిపిఎం గా ఖండిస్తున్నాం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కూం ద్రపు సోము నాయుడు సిపిఎం మండల నాయకుడు సిహెచ్ రామకృష్ణ యువజన సంఘ నాయకులు రాము మాట్లాడుతూ నిర్వాసితులకి పునర్వాసం కల్పించకుండా 2013 భూ సేకరణ ప్రకారంగా ఆర్ఆర్ ప్యాకేజీ అమల్లో తీసుకోకుండా మేజర్ సెన్సు పరిష్కారం చేయకుండా నిర్వహిస్తా ఉపాధి 70 శాతం ఇవ్వాలి చట్టాన్ని ఇవి ఏమి అమలు చేయకుండా చట్టాలను ఉల్లంఘించి రెవెన్యూ ఏపీఐసీసీ అధికారులు పోలీసులతో దౌర్జన్య చేయడం అన్యానికి పాల్పడడం ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నాం యాక్ట్ సాంగ్ కంపెనీ అనుకూలం కాకుండా నిర్వాహతులు సమస్యలు పరిగణంలో తీసుకొని న్యాయం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే విజయకుమార్ గారు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను లేనియెడల నిరవస్తుల్ని ఐక్యం చేసి నిర్వాస్తులుకు న్యాయం చేసే వరకు పోరాటం ఉద్యమం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పైల అప్పారావు లాలం రాజులమ్మ రాజాన నాగమణి ఆర్ మంగ ఆర్ రమణమ్మ పి పైడమ్మ ఆర్ సత్యవతి నిర్వాసితులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను గెలిపించండి

**– రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు**



**దేవరాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రైవాడ జలాశయం చైర్మన్, మాజీ జెడ్పీటీసీ పోతల పాత్రునాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎం.అలమండ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు గొర్లె సన్యాసినాయుడు అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రునాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృషితో ఎం. అలమండ గ్రామానికి రికార్డు స్థాయిలో నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా దశాబ్దాలుగా పెండింగ్?లో ఉన్న అలమండ – కోడూరు రహదారి నిర్మాణానికి మోక్షం లభించిందని, అలాగే గ్రామంలో ఆరు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, స్థానిక కోనేరు అభివృద్ధికి నిధులు కేటాయించడం శుభపరిణామమని ఆయన అన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఏకం కావాలని నాయకులు కోరారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామానికి మరిన్ని నిధులు సాధించుకోవచ్చుని, ప్రజల అభీష్టం మేరకే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఇదే వేదికపై సీనియర్ నాయకులు గొర్లె సన్యాసినాయుడు 'రథసప్తమి' పర్వదినం గురించి మాట్లాడుతూ సూర్యభగవానుడి జన్మదినమైన రథసప్తమి ఆరోగ్యానికి, ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆదిత్యుని అనుగ్రహంతో గ్రామంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రకృతి వైపరీత్యాలు తొలగి రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, డిడి నాయుడు, మాజీ ఎంపీపీలు కిలపర్తి భాస్కరరావు, పోతల అచ్చియమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు సూరెడ్డి నానాజీ, కాళ్ల ఈశ్వరరావు, తాడి చంటి తదితర నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం

## రైతు సంక్షేమమే ధ్యేయం

### సాగు నీటి సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే మాధవి సమీక్ష



**భోగాపురం, జనవరి 26, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా, రైతాంగ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. భోగాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సాగు నీటి సంఘాల ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌లు, డైరెక్టర్లతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగు నీటి సంఘాల ప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. సాగు నీరు వృధా కాకుండా, కాలువల దిగువున ఉన్న పొలాలకు కూడా సమృద్ధిగా నీరు అందేలా చూడాలన్నారు. సాగు నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కాలువల పూడికతీత, మరమ్మతు పనులను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలో సాగునీటి రంగంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ మండలాల పార్టీ నాయకులు, సాగు నీటి సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతుచిక్కని అంతర్గత బదిలీలు

- ఆకస్మిక బదిలీల వెనుక ఆంతర్యమేమిటో? – మేయర్‌కు తెలియకుండా బదిలీలు
- కమిషనర్ తీరుపై సర్వత్రా అసంతృప్తి




**విజయనగరం కార్పొరేషన్, జనవరి 25 (మేజర్ న్యూస్) :** విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న అయిదు గురు ఉద్యోగుల అంతర్గత బదిలీలపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సంవత్సరాల తరబడి ఒకే సీటులో పనిచేస్తున్న ఉద్యోగుల జోలికి వెళ్లకుండా, కేవలం అయిదుగురు ఉద్యోగులను అర్థాంతరంగా బదిలీ చేయడం పట్ల ఉద్యోగులు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. కనీసం నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి కూడా దృష్టికి తీసుకువెళ్లకుండా ఆకస్మికంగా చేపట్టిన ఈ బదిలీల వెనుక ఉన్న అంతుచిక్కని ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని వారు వాపోతున్నారు. ఈ విషయంలో ఇన్ ఛార్జ్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు,ఒక రికార్డు అసిస్టెంట్ తోపాటు ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఈనెల 22వతేదీన ఇంటర్నల్ ట్రాన్స్ ఫర్ చేస్తూ ఆర్‌ఓసీ నెంబర్ 2016/2025 సర్క్యులర్ జారీ చేశారు. ఇ3 గుమాస్తా తామరాపల్లి నవీన్ ను కమిషనర్ సీసీగా, సీ సెక్షన్ గుమాస్తా గేదెల సురేష్‌ను ఇ3 గుమాస్తాగా నవీన్ స్థానంలో నియమించారు. డిస్పాచ్ క్లర్క్ సోము కనకరాజును మెప్మా సెక్షన్ కు, అక్కడ పనిచేస్తున్న రెల్లి గౌరీశ్వరరావును రికార్డు రూమ్ మెయింటెయిన్స్ సెక్షన్‌కు, అక్కడ పని చేస్తున్న రికార్డు అసిస్టెంట్ బాతు పైడిరాజును డిస్పాచ్ క్లర్క్ గా నియమించారు. అలాగే మెప్మా సెక్షన్ లో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న రామిరెడ్డి రాజేశ్‌ను ఇంటర్నల్ ఆడిట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. మరో నాలుగు రోజుల్లో కొత్త కమిషనర్ వస్తున్న తరుణంలో ఆకస్మికంగా అంతర్గత బదిలీలు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని కార్యాలయంలో కొంతమంది ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న ఇద్దరు ఉద్యోగులను ఎవరి ప్రోద్బలంతో కీలక విభాగాలకు బదిలీ చేశారని వారు విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు. కార్యాలయంలో పాలనాపరంగా ఏ నిర్ణయం తీసుకున్నా మేయర్ దృష్టికి తీసుకువెళ్లాల్సి ఉంటుంది. అయితే నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లకుండానే అంతర్గత బదిలీలు జరిగాయని తెలిసింది. ఈ బదిలీల వెనుక ఓ కార్పొరేటర్ ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది.

## ఎరుకులపాకలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం-ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించిన వైస్‌ఎంపీపీ పాలవలస గౌరు





**బాడంగి, జనవరి 25 (మేజర్ న్యూస్) :** మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎరుకులపాకల గ్రామంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం వైస్ ఎంపీపీ పాలవలస గౌరు గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజాస్వామ్యానికి పునాదులుగా నిలిచిన సీనియర్ సిటిజన్స్‌ను వారు సన్మానించి, గ్రామంలోని ఓటర్లతో ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యత కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్

**రామభద్రపురం, జనవరి 25 (మేజర్ న్యూస్) :** గతంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ కోరారు. మండల పరిధిలోని కొండకెంగువ గ్రామంలో ఆదివారం గతంలో మంజూరు చేసిన హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఇంతవరకు వివిధ స్థాయిలో ఉన్న ఇళ్లను మార్చి నెలాఖరులోగా పూర్తిచేయాలని తెలిపారు. గతంలో మంజూరైన ఇళ్లకు ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం రూ.50 వేలు అదనంగా ఇస్తున్నారని, కావున లబ్ధిదారులు అలసత్వం ప్రదర్శించకుండా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కోటేశ్వరరావు, వైస్‌ఎంపీపీ బెల్లాన ప్రసాదరావు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రామస్వామి తిరుక్కల్యాణానికి రామతీర్థం ముస్తాబు

### వేడుకగా పందిర రాట







**నెల్లిమర్ల, జనవరి 25, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానంలో సీతారామచంద్ర ప్రభువు తిరుక్కల్యాణం, రథయాత్ర మహోత్సవాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లులో అధికారులు నిమగ్నమయ్యారు. ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 2 తేది వరకూ ఆలయంలో నిర్వహించనున్న స్వామివారి తిరుక్కల్యాణం, రథయాత్ర ఉత్సవాలకు ఆలయ అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏటా శ్రీ సీతారామస్వామికి తిరుక్కల్యాణ మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా ఇక్కడ జరిపిస్తారు. ఈనెల 29న స్వామి కల్యాణాన్ని పురస్కరించుకుని రథసప్తమి సందర్భంగా ఆదివారం ఉదయం 8.30 గంటలకు రామస్వామి దేవస్థానంతో పాటు, క్షేత్ర పాలకుడు ఉమా సదాశివ స్వామి వారి ఆలయంలో ముహుర్తపు రాట వేశారు. ఆలయ అర్చకులు మల్లికార్జున శర్మ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడే 27 రాత్రి 8 గంటలకు శివ, పార్వతుల కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపిస్తారు. 28న సాయంత్రం రామస్వామి దేవస్థానంలో ధ్వజ స్తంభంపై గరుత్మంతుడి చిత్రపటాన్ని ఎగురవేసి శ్రీరామ చంద్ర ప్రభువు కల్యాణానికి సకల దేవతా మూర్తులకు ఆహ్వానం పంపిస్తారు. 29న మూడు వాహనాల సేవ ఈ నెల 29న ఉదయం 8 గంటలకు శ్రీ మద్రామా యణ పారాయణం, వేదపఠనం, రాత్రి 7 గం టలకు స్వామి కల్యాణోత్సవం కీలక ఘట్టమైన మూడు వాహనాల సేవ, ఎదురుసన్నాహ మహో త్సవం వేడుకగా జరిపించి అదే రోజు రాత్రి 10 గం టలకు శ్రీ స్వామివారి తిరుక్క ల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించనున్నారు.

**31న రథంపై రాములోరి ఊరేగింపు :** ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 31న స్వామివారి రథ యాత్ర మహోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలను విజయవంతరంగా జరిపించేందుకు చర్యలు చేపడుతున్నామని దేవ స్థానం ఈఓ వై శ్రీనివాసరావు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన సిఎం ఆర్ అయిస్ట చిల్డ్రన్స్ టెన్నిస్ టోర్నమెంట్

## ప్రారంభం చేసిన మాజీ డి జి పి



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ బాబ్జి టెన్నిస్ కోర్టులో 19వ సీఎంఆర్ అయిస్ట చిల్డ్రన్స్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా మాజీ డిజిపి సాంబశివరావు, మాజీ జడ్జ్ రామక్రిష్ణ విచ్చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. డి జి పి సాంబశివరావు మాట్లాడుతూ పిల్లలకి క్రీడల పట్ల అవగాహన కల్పించాలని చదువుతోపాటు పిల్లలు ఎదుగుదలకు క్రీడలు కూడా ఉపయోగపడతాయని కనుక తల్లిదండ్రులు పిల్లలకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని ముఖ్యంగా ఇలాంటి టోర్నమెంట్లు చాలా అరుదుగా జరుగుతుంటాయని ఈ టోర్నమెంట్ నిర్వహించడం అంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక అందరూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలని అన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 19 సంవత్సరాలు నిర్వహించడం చాలా గర్వంగా ఉందని ఈ టోర్నమెంట్లో సుమారు 120 మంది బాలబాలికలు అండర్ 14, అండర్ 12 పాల్గొంటున్నారు ఇందులో ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, విశాఖపట్నం జిల్లా నుంచి పిల్లలు రావడం జరిగిందని సుమారు 10 మంది అంతర్జాతీయ టోర్నమెంట్ ఆడే పిల్లలు పాల్గొంటున్నారు . అలాగే సీనియర్ టోర్నమెంట్లో అన్ని క్యాటగిరిలో సింగిల్స్ డబుల్స్ క్వాలిఫైయింగ్ మ్యాచులు జరుగుతున్నాయి ఈ చిల్డ్రన్స్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి టోర్నమెంట్ సెక్రటరీ డి ఎస్ ఎన్ రాజు టోర్నమెంట్ డైరెక్టర్ కే సతీష్ అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చంద్,చీఫ్ కోచ్ బాబ్జి, మల్లికార్జున, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ 22వ వార్షికోత్సవం





**పద్మనాభం, జనవరి 25, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామం లో క్యాంప్ డేవిడ్ ప్రాంగణంలో గల స్ప్రింగ్ స్కూల్లో 22వ వార్షికోత్సవం సందర్భంగా క్రీడా దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ స్కూల్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ఆర్ డి రతన్ రాజు ముఖ్యఅతిథిగా, ప్రత్యేక అతిథిగా టిడిపి మాజీ మండల అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్ హాజరైనారు. స్ప్రింగ్ ఫీల్డ్ అదినేత ఆలివర్ రాయి క్రీడా దినోత్సవం ను ప్రారంభించి ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు విద్యార్థులు ఈ క్రీడా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచినారు. వీరిని నాలుగు భాగాలుగా విభజించి ఆ భాగాలకు పసుపు, ఎరుపు, నీలం, ఆకుపచ్చ వర్గాలుగా ఏర్పాటు చేసి ప్రతిభ కనబరిచిన వారిని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇచ్చి అభినందించడం జరిగినది. ఈ క్రీడా దినోత్సవంలో ప్రధాన ఆకర్షణంగా పెరేడ్లు, అగ్ని వలయాలలో నుంచి దూకటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు వేసిన డాన్స్ లు స్కూల్ కి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఆసక్తితో ఆనందంగా తిలకించారు. అనంతరం అలివర్ రాయి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే ముఖ్యం కాదని క్రీడలు వారి మానసిక స్థితిగతులను ఎంతో ప్రభావితం చేస్తాయని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెరిగేలా వారిని పెంచాలని తద్వారా పిల్లలకి మానసిక ఒత్తిడి నుంచి దూరం అవడమే కాక శారీరకంగా మంచి ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు. ఈ క్రీడా దినోత్సవం ఇంత బాగా నిర్వహించినందుకు యాజమాన్యానికి మరియు సిబ్బందికి ఉపాధ్యాయులకు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# రౌడీ షీటర్లకు సీపీ వార్నింగ్

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్ట్ అమలు
- హద్దు మీరితే ఉపేక్షించేది లేదు..

**- సీపీ శంఖబత్ర బాగ్చి**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



నగరంలో శాంతిభద్రతలను పటిష్టంగా కొనసాగించడమే లక్ష్యంగా విశాఖ సిటీ పోలీసులు ముందస్తు, నిరోధక చర్యలను మరింత ముమ్మరం చేశారు. డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో ఆదివారం నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో భాగంగా,పోలీస్ అధికారులు రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్లకు పిలిపించి, వారి గత కార్యకలాపాలు, ప్రస్తుత ప్రవర్తనపై సమగ్రంగా సమీక్షించారు. భవిష్యత్తులో ప్రజాశాంతికి భంగం కలిగించే ఎటువంటి చర్యలకూ పాల్పడరాదని, చట్టానికి లోబడి సత్ప్రవర్తనతో జీవించాలని కఠినంగా హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, బెదిరింపులు,గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు,చట్ట విరుద్ధ సమావేశాలు వంటి వాటిలో పాల్గొంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాంటి చర్యలు పునరావృతమైతే, సంబంధిత వ్యక్తులపై పీడీ యాక్ట్ (ప్రేవెంటివ్ డేటెన్షన్ యాక్ట్) అమలు చేసి, జైలుకు పంపడం జరుగుతుందని అధికారులు తేటతెల్లం చేశారు.అలాగే, రౌడీ షీటర్లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని, కుటుంబ జీవనంపై దృష్టి సారించి, ఉపాధి మార్గాల్లో స్థిరపడాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారాలని పోలీస్ అధికారులు సూచించారు. పోలీస్ శాఖ కేవలం శిక్షకే కాకుండా, సవరణ మరియు సంస్కరణకు కూడా అవకాశం ఇస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, వారి కార్యకలాపాలపై ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ చేపడుతున్నాయని పోలీసులు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.శాంతియుత నగర నిర్మాణమే లక్ష్యంగా విశాఖపట్నం సిటీ పోలీసులు జీరో టాలరెన్స్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి, ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



# యోగాతో ఆరోగ్యం



**గోపాలపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్:** రథసప్తమి పురస్కరించుకొని శ్రీ విజయ దుర్గ ఓంకార్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో 108 సూర్య నమస్కారాలు) రథసప్తమి పురస్కరించుకొని శ్రీ విజయ దుర్గ ఓంకార్ యోగ సెంటర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ వన్ లక్ష్మీపురం బ్రాంచ్ టు చినముసిడి వాడ సెంటర్లో 108 సూర్య నమస్కారాలు చేయించారు ఈ సందర్భంగా యోగా ట్రైనర్ సురేష్ .రమా.పూజిత. గ్రీస్మిత.మీడియాతో మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా మా కుటుంబం మొత్తం యోగా సాధనకై పని చేస్తున్నామని ట్రైనర్ గా శిక్షణ ఇస్తున్నామని లక్ష్మీపురం. చినముసిడివాడ.బ్రాంచ్లో అనేకమందికి శిక్షణ ఇచ్చి అనేక హెల్త్ కంప్లైంట్ లు లేకుండానయం చేశామని వారందరూ ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని అలాగే స్కూల్ విద్యార్థులు కూడా ట్రైనింగ్ ఇచ్చి ఇతర రాష్ట్రాల కాంపిటేషన్ లకుపంపించడం జరిగిందని ఇందులో అనేక విద్యార్థులు గోల్డ్ మెడల్స్ . బ్రౌన్జ్ మెడల్స్. సిల్వర్ మెడల్స్. సాధించడం జరిగిందని అందులో మా అమ్మాయి కూడా ఉందని మునుముందు అనేక మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి ఇంకా మంచి మంచి గోల్డ్ మెడల్స్ సాధించాలని కోరుతున్నానని అలాగే ప్రతి ఒక్కరికి యోగా అనేది ఒక అలవాటుగా నేర్చుకోవాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇంప్రెషన్ గా తీసుకొని మేముఈ సెంటర్ కొనసాగిస్తున్నామని తెలియజేశారు. అలాగే సెంటర్లో యోగ స్టూడెంట్స్ మాట్లాడుతూ మాకు ఎన్నో సంవత్సరాలుగా సుగరు . సయాటికా. పిసిఒడి. స్పాన్ లేటిస్అనేక హెల్త్ కంప్లైంట్స్ తో బాధ పడుతూ ఇక్కడికి వచ్చామని ట్రైనింగ్ తీసుకున్న తర్వాత ఇప్పుడు 60 సంవత్సరాలు నుండి ఇప్పుడు 30 సంవత్సరాల కుర్రాళ్ల తీర్చిదిద్దారని మా అందరి తరపున యోగ గురువులు సురేష్. రమ. పూజిత. గ్రీష్మిత. రుణపడి ఉంటామని సంస్థ సభ్యులు తెలియజేశారు.

## ఏయూ సాఫ్ట్ బాల్ పురుషుల,మహిళల జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్శిటీ సాఫ్ట్ బాల్ పురుషులు, మహిళల జట్టు ఎంపిక గొన్నా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అగనపూడిలో జరిగింది. ఈ ఏంపికలను ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వివిధ కళాశాలలు నుంచి వచ్చిన క్రీడాకారులు సాఫ్ట్ బాల్ యూనివర్శిటీ ఎంపికలో ప్రతిభ సాదించిన వారు ఆల్ ఇండియా యూనివర్శిటీ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. బీమిలి పట్నం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ గౌరీ శంకర్, సాఫ్ట్బాల్ అసోసియేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సత్యనారాయణ. గొన్నా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఫ్యాకల్టీ కరుణాకర్, పోతురాజు, ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ. పి.ఈ.టీ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## 72 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధం



**పద్మనాభం, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని 5 రైతు భరోసా కేంద్రాల్లో 72 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని పద్మనాభం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం వి ఎస్ చలం శనివారం తెలిపారు. అయినాడ,కృష్ణాపురం, బాందేపురం, పొట్నూరు, పాండ్రంగి గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో 72 టన్నులు యూరియా రైతుల కు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందులో కృష్ణాపురం, పొట్నూరు గ్రామాలలో రైతులకు పంపిణీ చేయడం పూర్తయింది అన్నారు. మిగిలిన రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం పంపిణీకి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల కోసం ఇది రెండవ దశలో 72 టన్నులు యూరియాను పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. రైతులు యూరియా మోతాదును తక్కువగా వాడుకున్నట్లయితే ఏ పంట కైనా పురుగులు ఆశించవని ఆయన రైతులకు సూచించారు. ఇప్పటికే మండలంలో ఉన్నటువంటి రైతులందరికీ యూరియా వాడకాన్ని తగ్గించమని, సేంద్రియ వ్యవసాయం చేసేందుకు రైతులందరూ అలవాటు పడాలని రైతులకు సూచించినట్లు తెలిపారు.

# భాస్కరుడి ముంగిట.. భక్తజన సంద్రం

**- అరసవల్లిలో వైభవంగా రాష్ట్ర పండుగ.. - దిగ్విజయంగా రథసప్తమి వేడుకలు - ఏర్పాట్లపై భక్తజనం సంతృప్తి..**

**- 3 నెలల అధికారుల కృషికి దక్కిన ఫలితం**



**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, ప్రత్యక్ష నారాయణుడు అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి జన్మదినోత్సవం 'రథసప్తమి' వేడుకలు కన్నులపండువగా జరిగాయి. రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన ఈ ఉత్సవాలకు ఆదివారం సెలవు దినం తోడవడంతో అరసవల్లి భక్తజన సంద్రమైంది. 'ఆదిత్యాయ నమః' అన్న నామస్మరణతో క్షేత్రమంతా పులకించిపోయింది. ఈ వేడుకల దిగ్విజయానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ నేతృత్వంలో గత మూడు నెలలుగా చేసిన నిరంతర కృషి సత్ఫలితాలను ఇచ్చింది.

### - పట్టువస్త్రాల సమర్పణ.. క్షీరాభిషేక వైభవం

శనివారం అర్ధరాత్రి 12:30 గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన 'క్షీరాభిషేకం'తో వేడుకలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర పండుగ హోదాలో జరిగిన ఈ ఉత్సవాల్లో పండితుల వేదమంత్రాల మధ్య క్షీరాభిషేక ఘట్టం మిన్నంటింది.

### - బైక్ పై ఎమ్మెల్యే పర్యవేక్షణ.. అడుగడుగునా సేవ

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం రాత్రి నుంచే క్షేత్రస్థాయిలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రద్దీ పెరిగిన సమయంలో ఆయన స్వయంగా ద్విచక్ర వాహనంపై క్యూలైన్ల వెంట పర్యటించడం భక్తులలో భరోసా నింపింది. కాలినడకన క్యూలైన్ల మధ్యకు వెళ్లి భక్తులతో ముచ్చటించి, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. చిన్నారులకు, వృద్ధులకు పాలు, మంచినీరు అందుతున్న తీరును పరిశీలించారు. ఎమ్మెల్యే చూపిన చొరవను, సేవా దృక్పథాన్ని సోషల్ మీడియాలో నెటిజన్లు వేనోళ్ల కొనియాడుతున్నారు.

### - 3 నెలల కష్టం.. అద్భుత ఫలితం

వేడుకల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం మూడు నెలల ముందే ప్రణాళికలు సిద్ధం చేసింది. కలెక్టర్, ఎస్పీలు పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, సెక్టార్ల విభజన, ట్రాఫిక్ మళ్లింపుపై తీసుకున్న నిర్ణయాలు రద్దీని క్రమబద్ధీకరించడంలో కీలక పాత్ర పోషించాయి. అడుగడుగునా చలువ పందిళ్లు, నిరంతర నీటి సరఫరా, మెడికల్ క్యాంపుల ఏర్పాటుపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. "ముందెన్నడూ లేని విధంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యత దక్కిందని, అరగంటలోనే దర్శనం పూర్తయిందని" పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. సామాన్యులకు పెద్దపీట వేయాలన్న లక్ష్యంతో ఈసారి ఆరు వరసలలో దర్శన భాగ్యం కల్పించారు. ఉచిత దర్శనం, రూ. 100 టికెట్ లైన్లను అధికారులు వేగంగా కదిలించారు. సాయంత్రం 4 గంటల సమయానికే సుమారు 1.40 లక్షల మంది దర్శించుకున్నారని కలెక్టర్ తెలిపారు. రూ. 500, డోనర్ లైన్లలో రద్దీ కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, ఎక్కడా తొక్కిసలాట జరగకుండా పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు అందించిన మజ్జిగ, పులిహోర, అన్నప్రసాద వితరణతో అరసవల్లి పురవీధులన్నీ ఆధ్యాత్మికతతో పాటు సేవా గుణానికి వేదికలుగా మారాయి.

### - వైవిధ్యభరిత వేడుకలు.. కళ్లు చెదిరే ప్రదర్శనలు

రథసప్తమి ఉత్సవాల్లో ఈసారి ఆధ్యాత్మికతకు తోడు పర్యాటక హంగులు భక్తులను అబ్బురపరిచాయి. ఏడు రోజులు పాటు జరిగిన ఉత్సవాల్లో ఆకాశ వీధిలో విహరించేలా ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్, హాట్ ఎయిర్ బెలూన్ ప్రయాణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. మూడు రోజుల పాటు సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు, సురభి నాటకాలు సంస్కృతిని ప్రతిబింబించాయి. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీత విభావరి యువతను ఉర్రూతలూగించగా, ఆకాశంలో అద్భుతంగా ఆవిష్కరించిన డ్రోన్ షో, రంగురంగుల లేజర్ బీమ్ షో, మిన్నంటిన బాణసంచా ప్రదర్శన క్షేత్రంలో పండగ వెలుగులు నింపాయి. మహిళా చైతన్యాన్ని చాటుతూ ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్, ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శన, భక్తి పారవశ్యంలో ముంచెత్తిన మహా శోభాయాత్ర ఉత్సవాలు, మెగా సూర్య నమస్కారాలు వంటివి ఉత్సవాల స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లాయి. మొత్తానికి ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ, అధికారుల 3 నెలల నిరంతర శ్రమతో ఏడు రోజుల రథసప్తమి వేడుకలు దిగ్విజయంగా ముగియడంతో యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. అరసవల్లి ఆదిత్యుని ముంగిట ఈ ఏడాది రథసప్తమి ఒక మధుర స్మృతిగా నిలిచిపోయింది.

# వైసీపీకి పటిష్టతకు రెడ్డి శాంతి ప్రత్యేక దృష్టి

**- జిల్లా నేతలు ధర్మాన ప్రసాద్, తమ్మినేని, కృష్ణదాస్ తో మంతనాలు - గ్రామస్థాయి కార్యకర్తలు, నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం - తెలుగుదేశం కుమ్ములాటాల పై దృష్టి**



కొత్తూరు జనవరి 25(మేజర్ న్యూస్ ) పాతపట్నం నియోజకవర్గం లో వైసీపీ పటిష్టత కు మాజీ ఎమ్మెల్యే మరియు పార్టీ క్రమశిక్షణ సభ్యురాలు రెడ్డి శాంతి అధినాయకత్వం సూచనలు తో చర్యలు చేపట్టారు. ముఖ్యం గా తెలుగుదేశం పార్టీ కుమ్ములాటలు ,వర్గాపోరాటాల పరిస్థితులపై ఆమె ఆరా తీస్తున్నారు. ఈ మేరకు జిల్లా వైసీపీ పెద్దలు ధర్మాన ప్రసాదరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తో విడివిడిగా కలసి పార్టీ పరిస్థితులు పై చర్చించిన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జిల్లాపార్టీ అభివృద్ధి కి వైసీపీ అగ్రనేత వై యస్ జగన్ పూర్తి స్వేచ్ఛ ధర్మాన ప్రసాదరావుకు ఇచ్చారని వస్తున్న వార్తలు నేపథ్యం లోమాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమాలోచనలకు ప్రాధాన్యత సంతరించుకోంది. గ్రామస్థాయి లో కార్యకర్తల కు పార్టీలో ప్రాధాన్యత కల్పించి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. గ్రామస్థాయిలో పార్టీ అట్టడుగు నుండి బలోపేతం చేసే దిశగా సంస్థాగత కమిటీలు నియామక ప్రక్రియ పై జిల్లా నేతల తో సుదీర్ఘంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించారు. గతంలో కాకుండా కార్యకర్తల కు అండగా ఉంటూ పార్టీ ముందుకు తీసుకొని వెల్లడమే లక్ష్యం గా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది లా ఉండగా వైయస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి హయాంలో హిరమండలం గొట్టా బేరేజ్ పై చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నత్త నడకగా సాగుతుండ డం పై రెడ్డి శాంతి ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కిడ్నీ బాదితుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్దానం త్రాగునీటి ప్రాజెక్ట్ పనులు వేగవంతం కాకపోవడం పై చర్చించారు. ఈ ప్రాజక్టు లు త్వరిత గతిన పూర్తి అయ్యేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని కలయిక లో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆమె వెంట కొత్తూరు నేతలు కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్య నారాయణ తో సహా హిరమండలం నేతలు పాల్గొన్నారు.




# సూర్యనారాయణ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జనవరి 25, మేజర్‌న్యూస్:** అరసవిల్లిలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం సూర్యనారాయణ స్వామి వారిని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కుటుంబ సభ్యులతో సహా ఆదివారం దర్శించుకున్నారు. రథసప్తమి సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కుటుంబ సభ్యులతో స్వామివారి దర్శించుకొని ,ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనం ,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిత్యుని నిజరూపం దర్శనం చేసుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు, ఆ సూర్యభగవానుడి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్లతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థించారు. సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలను జిల్లా యంత్రాంగం చక్కగా నిర్వహించిందని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ నిర్వహించిన వేడుకలలో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటరే సుప్రీం..

**- ఎమ్మెల్యే గొండు శంకర్..**




**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్:** మంచి సమాజం నిర్మించాలంటే మంచి ప్రభుత్వం ఉండాలి. మంచి ప్రభుత్వం ఉండాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.. మంచి నాయకుడిని ఎన్నుకోవాలి అంటే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క పౌరుడు వాటర్గా నమోదు చేసుకోవాలి. 16వ జాతీయ వాటర్ల దినోత్సవం లో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలి అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరం బాపూజీ కళామందిర్ లో జాతీయ 16వ వాటర్ల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మంచి సమాజం నిర్మించాలంటే మంచి నాయకుల్ని ఎన్నుకోవాలి, మంచి నాయకుని ఎన్నుకోవాలంటే ఓటర్లుగా నవోదయ శతశాతం భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. యువత అంతా స్వచ్ఛందంగా 18 సంవత్సరాలు నిండిన వెంటనే వాటర్ గా నమోదు చేసుకోవాలని, భారత పౌరులుగా గుర్తింపు తెచ్చుకొని సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులకు అర్హత ఓటేనని పేర్కొన్నారు. ఓటును సద్వినియోగం చేసుకొని మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని విజ్ఞులైన మేధావులు అందరూ ఓటు విలువపై ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు చైతన్యంపై, బలమైన ప్రజాస్వామ్యం కొరకు ఓటును స్వేచ్ఛగా స్వచ్ఛందంగా మంచి వ్యక్తులను ఎన్నుకునేందుకు, మంచి వ్యక్తులు సమాజంలో ఉన్నత స్థితిలో రావడానికి దోహదపడుతుందని, ఓటు యొక్క గొప్పతనాన్ని అందరం సమిష్టిగా ప్రజల్లో ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. ఓటర్ల చైతన్యంపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా డిఆర్ఓ, రెవిన్యూ అధికారులు, ఫిదా కళాశాలల యువత, పలువురు పట్టణ ప్రముఖులు, సీనియర్ వాటర్స్, తదితరులు పాల్గొన్నారు




## సామూహిక సూర్య నమస్కార సాధన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రథసప్తమి సందర్భంగా ఆదివారం స్థానిక రుషి యోగా కేంద్ర సాధకులు స్థానిక ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. 30 మందికి పైగా సాధకులతో ధనుంజయ్ గురూజీ సూర్య నమస్కారాలు చేయించారు. సూర్యనమస్కారాల ద్వారా ఆరోగ్య, ఆధ్యాత్మిక ప్రయోజనాలు పొందవచ్చునని అయన తెలియజేశారు.

# నేటి నుండి శంబర పోలమాంబ జాతర ప్రారంభం

- సోమవారం నాడు తొలేళ్ల ఉత్సవం - మంగళవారం నాడు సిరిమానోత్సవం
- బుధవారం నాడు అంపకోత్సవం - శంబర యాత్ర స్థలానికి చేరిన సిరిమాను
- సోమడ వలస పొలిమేరల నుండి తీసుకువచ్చిన వైనం - గుజ్జుమాను శీబిల్లి పెద్ద వలస పొలిమేరలో లభ్యం
- సిరిమాను తెచ్చే పనిలో వందలాది మంది గ్రామస్తులు - సోమవారం ఉదయం సిరిమానుగా మలిచే పనిలో వడ్రంగులు
- నేటి సాయంత్రానికి సిరిమాను రథం సిద్ధం









**మక్కువ, జనవరి 26 (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రుల ఇలవైల్పు శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర సోమవారం శంబర గ్రామంలో ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవానికి సంబంధించి, సిరిమాను కర్రను ఆదివారం మధ్యాహ్నం శంబర గ్రామ యాత్ర స్థలానికి చేరుకుంది. సిరిమాను నరికిన ప్రదేశం నుండి యాత్ర స్థలంలోకి తీసుకువచ్చేందుకు శంబర, శీబిల్లి పెద్ద వలస గ్రామానికి చెందిన వందలాది మంది పిన్నలు, పెద్దలు పాల్గొన్నారు. పూర్వాచారం ప్రకారం శీబిల్లిపెద్దవలస గ్రామానికి చెందిన వారు కూడా సిరిమాను తెచ్చే కార్యక్రమంలో పాల్గొనడం ఆచారం. సిరిమాను తెచ్చేందుకు పశువుల యేర్లు ఉపయోగించారు. సోమడవలస సమీపంలో ఈ ఏడాది సిరిమానోత్సవానికి ఉపయోగించే సిరిమాను తీసుకువచ్చారు. గుజ్జ మానును శీబిల్లి పెద్ద వలస సమీపంలోనే లభ్యం కావడంతో పశువుల యేర్లు , ట్రాక్టర్ సహాయంతో శంబర గ్రామంలో తీసుకొచ్చారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయానికి సిరిమానుతో పాటు గుజ్జ మాను యాత్ర స్థలానికి చేరుకున్నాయి. ఇలా తీసుకువచ్చినా సిరిమాను సోమవారం ఉదయం నుంచి గ్రామంలో గల వడ్రంగిలు అంతా వచ్చి ఆనవాయితీ ప్రకారం సిరిమాను గా తయారు చేస్తారు. సోమవారం అంతా సిరిమాను తయారుచేసి, సోమవారం సాయంత్రానికి యాత్రా స్థలం లో సిరిమాను రథంపై కట్టి భక్తుల దర్శనార్థం ఉంచుతారు. యాత్రా స్థలం లో ఉంచిన సిరిమాను మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పూజారి అధిరోహిస్తారు. తదుపరి గ్రామంలో సిరిమాను మంగళవారం నాడు తిరుగుతుంది.

**సిరిమాను రథం సిద్ధం :** శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం నాడు, సిరిమాను ఊరేగించేందుకు ఉపయోగించే అమ్మవారి సిరిమాను రథం సిద్ధం చేశారు. సిరిమాను ఉపయోగించేందుకు శాశ్వత రథం గతంలోనే తయారు చేశారు. ఈ ఏడాది కూడా నాణ్యత పరీక్షలు నిర్వహించిన సిరిమాను తిప్పేందుకు ఉపయోగించనున్నారు.

# శంబర జాతర ఏర్పాట్లు భేష్ ... రహదారి సౌకర్యాలు తుస్స్..?

- దుమ్ము రేపుతున్న మక్కువ-సాలూరు రహదారి - మంత్రి హెచ్చరించిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- మక్కువ-బొబ్బిలి రహదారంతా గోతుల మయమే.. - ఈ ఏడాది భక్తులకు రహదారి ఇబ్బందులు తప్పలేదు







**మక్కువ, జనవరి 25, (మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర సోమవారం నుండి ప్రారంభం కానుంది. జాతర ఏర్పాటల్లో జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. జాతర నిర్వహణకు సబ్ కలెక్టర్ వైశాలిని ప్రత్యేక అధికారిగా నియమించారు. గడిచిన వారం రోజులుగా అధికారులంతా గ్రామంలోనే తిష్టి వేసి జాతర ఏర్పాట్లు చేపడుతు న్నారు. జాతరకు వచ్చే ఏ ఒక్క భక్తులు ఇబ్బంది పడకూడదు అన్న సంకల్పంతో అధికారులు ఏర్పాటు చేపట్టారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చదురు గుడి , వనం గుడిని వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనానికి వెళ్లేందుకు క్యూలైన్లు ఇప్పటికే సిద్ధం చేశారు. చదురు గుడు నుండి వనం గుడి వరకు ప్రత్యేక విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. త్రాగునీటితోపాటు జాతర సమయంలో తాత్కాలిక మరుగు దొడ్లులు ఏర్పాట్లులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనిపించారు. జాతరకు మూడు రోజుల ముందు నుండే పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. సినిమాను తిరిగే రోడ్లన్నీ నీటితో శుభ్రపరిచి దుమ్ము దూలి లేకుండా చేస్తున్నారు. జాతర ఏర్పాట్లన్నీ బేష్ గానే ఉన్న.. రహదారుల మరమ్మతులను మాత్రం అధికారులు పట్టించుకోలేదు. రాష్ట్ర స్త్రీ శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్వయంగా హెచ్చరించిన మక్కువ-సాలూరు రహదారి మరమ్మత్తు పనులు సక్రమంగా జరిపించలేదని ఆరోపణలు ఉన్నాయి. శనివారం జాతర ఏర్పాట్లు పరిశీలినలో భాగంగా శంబర గ్రామం వచ్చిన జిల్లా కలెక్టర్ ఎదుటే మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయినా రోడ్లు భవనాల శాఖ అధికారులు తీరు మారలేదు. మక్కువ వంతెన మీదనైతే మరీ దారుణంగా చిప్స్ చల్లేసి చేతులు దులుపుకున్నారు. దీనివలన ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు లేకపోలేదు. ఏది ఏమైనా ఈ ఏడాది జాతర ఏర్పాట్లు భేష్‌గా ఉన్న.. రహదారి సౌకర్యాలు తూస్మనిపించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ డి.రవి



**పాచిపెంట, జనవరి 25, మేజర్ న్యూస్ :** ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ డి.రవి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ డి రవి మాట్లాడుతూ ఓటుకు నోటు వీడనాడి ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని తెలిపారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజనులకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దండి ఏడుకొండలరావు, డిటి రంగారావు, సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, వీఆర్ఏలు మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## పార్వతీపురం సూర్యా పీఠంలో ప్రత్యేక పూజలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు జడ్జ్ చీకటి మానవేందర్ రాయ్





**పార్వతీపురం, జనవరి 25, మేజర్ న్యూస్ :** పార్వతీపురం సూర్య పీఠం లో రథసప్తమి వేడుకలు ప్రత్యేక పీఠ డిపతులు వేమకోట నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులతో కిటకిటలాడుతున్న సూర్య పీఠం ఆలయం కొన్ని దశాబ్దాలుగా ఎంతో ప్రాముఖ్యత పార్వతిపురంలోని సూర్య పీఠం దేవాలయం సంతరించుకుంది. పార్వతిపురం మన్యం జిల్లా ప్రజలే కాకుండా పక్క రాష్ట్రం ఒరిస్సా నుంచి కూడా సూర్యపీఠాన్ని విశేషంగా విచ్చేస్తున్న భక్తులు దర్శించుకున్నారు.తెల్లవారుజాము నుంచే క్యూలైన్ లో భక్తులతో కిటకిటలాడుతుంది. ఆల .య ప్రాంగణంలో భక్తులు సూర్య నమస్కారాలు చేసి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.లోక కళ్యాణ ఆర్థం ప్రతి ఏటా సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నట్లు సూర్యాపేట పీఠాధిపతులు వేమకోట నరహరి శాస్త్రి తెలిపారు. ప్రపంచంలో యుద్ధాలు వంటివి ఆగిపోయి శాంతి నెలకొల్పాలని పూజలు నిర్వహించి నట్లు తెలిపారు.రాష్ట్ర హైకోర్టు జడ్జ్ సీహెచ్ మానవేంద్ర రాయ్ స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా హైకోర్టు జడ్జికి వేదమంత్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు నరహరి శాస్త్రి శిష్య శిష్య బృందంతో సాదర స్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హైకోర్టు జడ్జికి తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక పఠనంపై అవగాహన



**బాడంగి, జనవరి 25, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో "చదవడం మా కిష్టం" కార్యక్రమంలో భాగంగా ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్, బాడంగి గురుకుల పాఠశాల సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం. ప్రసాద్ విద్యార్థినీ-విద్యార్థులకు సామాజిక అంశాలు, పుస్తక పఠన ప్రాధాన్యతపై వివరించారు. గ్రంథాలయ వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం తపై ఆసక్తి పెంచేలా టీవీ ద్వారా నీతి కథలు వినిపించగా, చదరంగంపై మక్కువ ఉన్న విద్యార్థులకు ఆన్లైన్ మెళుకువలు తెలియజేశారు.

## కుమిలిలో ఘనంగా సూర్య జయంతి వేడుకలు



**పూసపాటిరేగ, జనవరి 25, మేజర్ న్యూస్ :** మండలంలోని పురాతన ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సూర్యనారాయణ మూర్తి ఆలయ సన్నిధిలో సూర్య జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మీకు జాబు నుంచే ఆలయ తలుపులు తెరవడంతో ఆదిదేవుడు సూర్యనారాయణ మూర్తిని దర్శించుకునేందుకు భక్తులు వేంచేశారు. మొదట ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదరావు ఆధ్వర్యంలో పిడకలను ఏర్పాటు చేసి ఆవుపాలను పొంగించారు. అనంతరం శ్రీ ఉషాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ మూర్తి స్వామి వారని వివిధ పుష్పాలతో అలంకరించడమే కాకుండా పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. సూర్యాష్టకం తో పాటు ప్రత్యేక పూజలను కూడా నిర్వహించారు. రథసప్తమి పర్వదినాన ఆదివారం కూడా కలిసి రావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రత్యేక దర్శనాలను చేయించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా ఓటరు దినోత్సవం : సీనియర్ సిటిజన్లకు సన్మానం



**రామభద్రపురం, జనవరి 25 (మేజర్ న్యూస్) :** మండల రెవెన్యూ కార్యాలయంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ అజారఫీజాన్ మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. సాధారణ ప్రజలకు ఓటుహక్కు ఒక వజ్రాయుధమన్నారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఓటుహక్కు దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, రెవెన్యూశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీఏ పరీక్షకు 47 మంది హాజరు



**చీపురుపల్లి జనవరి 25 (మేజర్ న్యూస్) :** స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎన్‌సీసీఏ పరీక్షకు 47 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎన్‌సీసీ అధికారి మామిడి శ్రీనివాసరావు తెలిపారు. తన ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 47 మంది కెడిట్స్ ఎన్‌సీసీఏ ధ్రువపత్రం పొందేందుకు పరీక్ష నిర్వహించామన్నారు. పరీక్ష పర్యవేక్షకులుగా పెట్టీ ఆఫీసర్ హేమంత్ సికార్వర్, కె.వేణుగోపాలరావులు

# తాసిల్దార్ హేమంత్ కుమార్‌కు అవార్డు పట్ల హర్షం

### – ఉత్తమ ఏఈఆర్ఓగా హేమంత్ కుమార్ ఎంపిక

**తెర్లాం, జనవరి 25 (మేజర్ న్యూస్) :** 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ కు ఉత్తమ ఏఈఆర్ఓగా అవార్డు పట్ల పలువురు హర్షణ వ్యక్తం చేశారు.. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెర్లాం ప్రస్తుత ఎఫ్ఎసి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన గొంగాడ సత్యనారాయణ అవార్డును కలెక్టరు వారి చేతుల మీదుగా అందుకున్నారు ఈ అవార్డును కలెక్టర్ ప్రకటించడం పట్ల పలువురు ఈ అవార్డు ఆయన గౌరవాన్ని మరింత ఇనుమడి శీ ప చేస్తుందని పలువురు కొనియాడారు..తాసిల్దార్ హేమంత్ కుమార్ సెలవులో ఉన్న కారణంగా ఈ అవార్డును తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు పట్ల మండల ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు అధికారులు అనధికారులు




రాజకీయ ప్రజాప్రతినిధులు ఆయా కార్యాలయాల సిబ్బంది ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం.. ఓటు హక్కుపై అవగాహన సదస్సు



**విజయనగరం, జనవరి 25 మేజర్ న్యూస్ :** నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా పోలీస్ స్టేషన్ నుండి కలెక్టరేట్ వరకు ఓటర్ల అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశాన్ని చదివి వినిపించారు. ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు.

**ప్రజాస్వామ్యానికి వెన్నెముక ఓటు: ఆర్డీవో కీర్తి :**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో డి.కీర్తి మాట్లాడుతూ, 2010 నుండి దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. రాజ్యాంగం అమలులోకి రావడానికి ఒకరోజు ముందే ఎన్నికల కమిషన్ ఏర్పడిందని, అప్పటి నుండి ప్రజాస్వామ్య పరిరక్షణలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు.

మతం, కులం, జాతి, భాష అనే భేదాలు లేకుండా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎన్నికల్లో 70 శాతం మంది మాత్రమే పాల్గొంటున్నారని, మిగిలిన వారిని కూడా చైతన్యపరిచి స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగే ఎన్నికల్లో భాగస్వాములను చేయాలని ఆమె కోరారు.

**సుస్థిర ప్రభుత్వానికి ఓటే ఆధారం: ఎస్డీసీ వెంకటేశ్వరరావు**

ఎస్డీసీ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు ద్వారానే సుస్థిర ప్రభుత్వం సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడంలో ఓటర్ల దినోత్సవం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**విజేతలకు బహుమతుల ప్రదానం**

ముందుగా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా అత్యధిక సార్లు ఓటు వేసిన వృద్ధులను, ఓటింగ్‌లో పాల్గొన్న ట్రాన్స్ జెండర్లను అధికారుల




బృందం ఘనంగా సన్మానించింది. అనంతరం ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌లో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అప్పలరాజు, డీఈవో మాణిక్యం నాయుడు, తహసీల్దార్లు, బీఎల్వోలు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ రాంసుందర్ రెడ్డికి ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం




**విజయనగరం జనవరి 25 మేజర్ న్యూస్:** ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు గాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. రాంసుందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. జిల్లాలో ఓటరు జాబితా రూపకల్పన, ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్నికల విధుల్లో అత్యుత్తమ విధానాలను అమలు చేసినందుకు గాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం విజయనగరం జిల్లాను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిఇఓ వివేక్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్, విశ్రాంత సిఇఓ నిమ్మగడ్డ రమేష్ కుమార్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఈ విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ కింద విజయనగరం జిల్లా రెవెన్యూ అధికారి ఈ. మురళి కూడా ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారాన్ని స్వీకరించారు. అలాగే, గజపతినగరం నియోజకవర్గం బొండపల్లి మండలం 161వ పోలింగ్ కేంద్రం స్థాయి అధికారి ఎల్. సత్యనారాయణ ఉత్తమ క్షేత్ర స్థాయి అధికారిగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.

## మూలశెలగాంలో మెడికల్ క్యాంపు... రోగులకు వైద్య పరీక్షలు, మందులు పంపిణీ

**రామభద్రపురం, జనవరి 25 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రావివలస పంచాయతీ మూలశెలగాంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం మంచం పట్టిన గిరిజనులు అనే శీర్షికన ఆదివారం ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆరికతోట పీహెచ్సీ వైద్య సిబ్బంది ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోగులు వేడిచేసిన నీటిని తాగాలని సూచించారు. అలాగే చుట్టపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమ తెరలు ఎక్కువగా వినియోగించాలని సూచించారు. ఆరికతోట మెడికల్ ఆఫీసర్ ఎం. అపర్ణ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రెడ్డి, పీహెచ్ఎన్ పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్ల లో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం






**గుర్ల:జనవరి 25:మేజర్ న్యూస్:** స్థానిక కస్తూరిబా పాఠశాలలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం తాసిల్దార్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్లతో ఓటుహక్కు వినియోగంపై ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యత కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.18ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నేడు డబ్బై శాతం మంది మాత్రమే తమ ఓటును వినియోగించుకుంటున్నారన్నారు.ఓటు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు ఉందని తెలిపారు.

ఓటు లేని వారు ఓటు హక్కు పొందాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఓటరను ఘనంగా సన్మానించారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నారాయణమ్మ ఆర్ఐ అప్పల రాజు, దుర్గా ప్రసాద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ



**నెల్లిమర్ల, జనవరి 25, మేజర్ న్యూస్ :** వేణుగోపాలపురంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఏర్పాటుచేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి యు మాణిక్యం నాయుడు ఆదివారం ఆవిష్కరించారు. విజయనగరం శారదాపీఠం, డైట్ కళాశాలలో 2024- 25 పనిచేసిన అధ్యాపకులు సహకారంతో రథసప్తమి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. డిఇఓ మాట్లాడుతూ డైట్ కళాశాలలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేయడం శుభపరిణామని, అన్నారు.

ప్రతి విద్యాసంస్థలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ పగడాలమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ దత్తి అప్పలనాయుడు, స్టాఫ్ సెక్రటరీ చిన్నంనాయుడు, డి. ఈశ్వరరావు, డైట్ ప్రస్తుత, పూర్వపు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**రామభద్రపురం (మేజర్.న్యూస్) :** మండలం లోని నాయుడు వలస గ్రామంలో 16 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని సచివాలయ కార్యదర్శి రామ రాజు, సచివాలయ సంక్షేమ సహాయకులు పువ్వల రామ కృష్ణ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఆంగ్ల భాష సహాయకులు,కారుణ్య సంస్థ అధినేత జెసి రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు,పటిష్టతకు వయోజన ఓటే కీలకం అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనుడు ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటును వినియోగించుకోవాలన్నారు.ప్రభుత్వాల నిర్మాణం, వాటి పతనం ఓటు ద్వారానే సాధ్యం అన్నారు. పౌరునికి గౌరవం, గుర్తింపు ఓటుద్వారానే లభిస్తుందన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల హె ఎమ్ వేణు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఓటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, జనవరి 25, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కె శ్రీకాంత్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఓటుహక్కు వినియోగంపై ప్రమాణం చేయించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యత కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేడు 75 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటి జన్ ఓటరుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిటి సత్యనారాయణ, ఆర్ఐ సతీష్, బిఎల్ ఓలు పాల్గొన్నారు.

# తెర్లాంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**తెర్లాం జనవరి 25 మేజర్ న్యూస్ :** 16 వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు శనివారం తెర్లాంలో ఘనంగా నిర్వహించారు. ఎఫ్.ఎ.సి. తహశీల్దార్ జి. సత్య నారాయణ అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సీనియర్ సిటిజన్ ఓటర్లను ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే పలు రకాల పోటీలను విద్యార్థులకు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కోసం ఏర్పాటుచేసిన ఓటరు జాబితాలో నమో దు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ జి. సత్య నారాయణ కోరారు. కార్య క్రమంలో వారితో పాటు అర్.ఐఎం. కృష్ణ మూర్తి నాయుడు సర్పంచ్ బోనెల రూప ఎంపిటిసి జి.ఆనంద్ బిఎల్వో వీఆర్వో దుమ్మిద రాము సీనియర్ సిటిజన్‌లు తదితరులు పాల్గొన్నారు.



# భోగాపురంలో జాతరో జాతర

### మార్చి 9నుంచి కనకదుర్గమ్మ ఉత్సవాలు
### ఉత్సవ కమిటీ నిర్వాహకులు కందుల రఘుబాబు వెల్లడి



**భోగాపురం, జనవరి 26, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గమ్మ జాతర మహోత్సవాలకు ముహూర్తపు తేది ఖరారైంది. మార్చి 9, 10, 11 తేదీల్లో అమ్మవారి 62వ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు కందుల రఘుబాబు ఆధ్వర్యంలో వెల్లడించారు. ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు సన్నహాలు చేపడుతున్నారు. వేద పండితులు గురునాథరావు ముహూర్తపు తేదీని ఖరారు చేస్తూ కందుల రఘుబాబు, కొమ్మూరు సుభోషణరావుకు ముహూర్తపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల విశ్వేశ్వరరావు, ఆళ్ల ఉదయబాబు, రౌతు వాసుదేవరావు, కొమ్మూరు శ్రీధర్ తదితర గ్రామ పెదలు పాల్గొన్నారు.

## సమగ్ర ఓటర్ జాబితా తయారీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎల్.కోట తహసీల్దార్‌కి అవార్డు




**లక్క వరపు కోట జనవరి 25 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండలం ఇంచార్జి తహసీల్దార్ టీ రమేష్ కేంద్ర ఎన్నికల సంఘం 16 వ జాతీయ ఓటర్ దినోత్సవంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర ఓటర్ జాబితా తయారీ లో ఎటువంటి తప్పులు లేకుండా ఉత్తమ ప్రతిభ కనబర్చి జాబితా తయారీ కి చర్యలు తీసుకున్నందుకు (సమ్మరీ ఇంటెన్సివ్ రివిజన్) భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకుగాను శృంగవరపుకోట నియోజకవర్గంలో బెస్ట్ సూపర్వైజర్‌గా గుర్తించి ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో రెవెన్యూ డివిజనల్ అధికారి దాట్ల కీర్తి, విజయనగరం వారి చేతులు మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగినది అని తహసీల్దార్ తెలిపారు ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది రమేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్లేపల్లిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**లక్కవరపుకోట, జనవరి 25 (మేజర్ న్యూస్) :** మండలంలోని కల్లేపల్లి గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. మాఘ పౌర్ణమి రోజున జరగనున్న శ్రీ సదానందేశ్వర విజయకేశవ అభయ ఆంజనేయ స్వామి తీర్ధ మహోత్సవ సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ టోర్నీలో గెలుపొందిన జట్లుకు వరుసుగా 10 వేలు,5 వేలు, 3 వేలు ప్రైజ్ మనీ ఉంటుందని వీటితో పాటు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, సీరీస్ ఉంటాయని తెలిపారు. ఆదివారం జరిగిన మ్యాచ్ లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి.కొత్తవలస, కోలవానిపాలెం, ములకలాపల్లి, మన్నిపాలెం, కొత్తూరు, ముసిరాం, కొత్తవలస రామ్జీ నగర్, గొర్లెవానిపాలెం జట్లు పాల్గొన్నాయి.ఇందులో కొత్తవలస, మన్నిపాలెం, కొత్తూరు, ముసిరాం జట్లు విజేతలగా నిలిచినట్లు మేనేజింగ్ కమిటీ గోకేడ గణేష్, హరివర్ధన్‌లు తెలిపారు.

# అధికారుల నిర్ణయంతో శంబర జాతర పార్కింగ్ పాటదారునకు తీవ్ర నష్టం

**– పాట కరారు చేశామని సగం డబ్బులు కట్టించుకున్నారు – తీరా పాట రద్దు చేయడం భావ్యమేనా..**
**– శంబర జాతర పార్కింగ్ నిర్వాహణ పాటదారుడు ఆవేదన**





**మక్కువ, జనవరి 25 (మేజర్ న్యూస్) :** అధికారుల రోజుకో నిర్ణయంతో శంబర పోలమాంబ అమ్మవారి జాతరలో పార్కింగ్ నిర్వహణ పాటదారునికి తీవ్ర నష్టం వాటిలిందని బాధ్యత వాపోతున్నాడు. శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా పార్కింగ్ ప్రదేశాల నిర్వహణతో పాటు ఆశీల వసూళ్లకు అధికారులు గత నెల 31 తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించారు. అధికారులు నిర్వహించిన బహిరంగ వేలంపాటలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా అందులో హెచ్చు పాట పారుడు విశాఖపట్నం పెందుర్తికి చెందిన రాపాక రవికుమార్ బహిరంగ వేలంపాటలో పార్కింగ్ నిర్వహణ పాటను కైవసం చేసుకున్నారు.

పాట పాడిన రోజే పాటలో సగం డబ్బులు 56 వేల రూపాయలు శంబర గ్రామ కార్యదర్శి ఫోన్ పే కి, వారి ఆదేశాల మేరకు జమ చేయడం జరిగిందని బాధితుడు వాపోతున్నాడు. పార్కింగ్ ప్రదేశం నిర్వహణ పాట తమకే ఇచ్చినట్టు వేలం పాట నిర్వహించిన సమయంలో హాజరైన శంబర కార్యదర్శి , ఉప సర్పంచ్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఎంపీటీసీలు కూడా తెలిపారు. పాట తమకు దక్కినందున ఆ సమయంలో వారితో పాటు పంచాయతీ కార్యంలో ఫోటోలో కూడా దిగాను. ఈ నేపథ్యంలో పార్కింగ్ ప్రదేశము నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నానని బాధితుడు రాపాక రవికుమార్ తెలిపారు.

కావలసిన టిక్కెట్లను ముద్రించుకోవడం జరిగింది. పనిచేసే సిబ్బందికి అడ్వాన్సుల్ కూడా ఇవ్వడం జరిగింది. బారికేడ్లు సమకూర్చుకొని శంబర తరలించడం జరిగింది. తీరా జాతర సమీపించిన సమయంలో పై అధికారులు పాటను రద్దు చేయమన్నారని పాట నిర్వాహకులు గ్రామ కార్యదర్శి తెలిపారని బాధితులు వాపోతున్నాడు. గత ఏడాది కూడా తానే పాటను దక్కించుకోవడం జరిగింది. గత ఏడాది పాటలో నష్టం రావడంతో ఈ ఏడాదైనా నష్టాన్ని పూడ్చుకోవాలన్న ఆశతో ఒక లక్ష ఆరు వేల రూపాయలకు పాట పాడడం జరిగింది. గతంలో తమకున్న అనుభవంతో ముందస్తుగా లక్షల రూపాయలకు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తీరి పాట రద్దు చేయడంతో తమకు తీవ్ర నష్టం ఏర్పడిందని బాదితుడు విలపిస్తున్నారు. దీనిపై ఇటీవల మక్కువలో జరిగిన పీజేఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు అర్జీని సమర్పించిన తమ ఆవేదనను అధికారులు పట్టించుకోలేదని వాపోతున్నాడు. అధికారులు చర్య వలన తమకు సుమారు లక్ష 50 వేల రూపాయలు వరకు నష్టం వాటిలింది. అధికారులు పునరాలోచిన చేసి పార్కింగ్ నిర్వహణ ఆసీలు వసూలు పాట తమకు అప్పగించాలని, లేనిపక్షంలో తమకు జరిగిన నష్టాన్ని పోర్చాలని బాధితుడు కోరుతున్నాడు. దీనిపై అధికారులు నిర్ణయం చేయాల్సి ఉంది.

# చిన శంబర పోలమాంబ జాతరకు బందోబస్తు ఏర్పాటు

**– స్థానిక ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడి – మరుపెంటలో జాతర జరగనున్న ప్రదేశంను పరిశీలన – బైక్ లు,కార్లు, ఆటోలకు కేటాయించిన ప్రదేశంలో పార్కింగ్ చేయాలి**



**గరుగుబిల్లి, జనవరి 25, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న చిన శంబర పోలమాంబ జాతరకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ వెల్లడించా రు. ఈమేరకు మరుపెంట గ్రామంలో సోమవారం నుంచి ప్రారంభం కాను న్న చిన శంబర పోలమాంబ జాతర లో భాగముగా మంగళవారం జరగ నున్న జాతరకు మొక్కులు చెల్లించు కునేందుకు గరుగుబిల్లి మండలంతో పాటు పరిసర మండలాలు వీర ఘట్టం, వంగర, బలిజిపేట, జియమ్మ వలస, కురుపాం మండలాల పరిధి లోని ఆయా గ్రామాల నుంచి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందు కు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు ఎస్ ఐ సూచించా రు. చిన శంబర పోలమాంబ జాతరకు వచ్చే భక్తులు సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్కింగ్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్రదేశాలలో కార్లు, బైకులు, ఆటోలను నిలుపు దల చేయాలని వెల్లడించారు. చిన శంబర పోలమాంబ జాతరలో ఎటు వంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పోలీసు శాఖ ఉన్నతాధికారుల సూచనలు, సల హాలు మేరకు అవసరమైన బందో బస్తును ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. చిన శంబర పోలమాంబ జాతరకు అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతోందని ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ తెలిపారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు



**గరుగుబిల్లి, జనవరి 25 (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి దివ్య కళ్యాణ మహోత్స వమును ఘనంగా నిర్వహిం చేందు కు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావళి నది తీరమున స్వయం వ్యక్తమై వెలసి భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తున్న కలియుగ ఇలవేల్పు, ఆరాధ్య దైవం శ్రీవెంకటే శ్వరస్వామి, 1968-69 వ సంవత్స రంలో తోటపల్లి వద్ద శ్రీవెంకటేశ్వర స్వామిగా ఉద్భవించారు. తదుపరి చుట్టు పక్కల గ్రామస్తులందరూ వీరఘట్టం వాస్తవ్యులైన డాక్టర్ నల్లాన సాంబశివరావు అధ్యక్షతన కమిటీగా ఏర్పడి దేవాలయమును నిర్మాణం చేపట్టి 1972వ సంవత్స రంలో ప్రతిష్టించారు. అప్పటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం దిన దిన ప్రవర్ధమానము చెందింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఆలయంలో మాఘ శుద్ధ ఏకాదశి రోజున శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యా ణమును నిర్వహిస్తున్నారు. ఈసంద ర్భంగా ఈనెల 29వ తేదిన సాయం కాలం అయిదు గంటల నుండి ఆలయ ప్రాంగణంలో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమును నిర్వహించనున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధ న, ధ్వజారోహణం, వాస్తు-యోగీశ్వ రహోమము, విశేష హోమములు, శాత్తుమురై, తదితర పూజా కార్య క్రమాలు జరగనున్నాయి. అదే విధం గా ఉదయం 9 గంటలకు ఎదురు సన్నాహోత్సవము, శ్రీస్వామివారి తిరువీధి మహోత్సవముతోపాటు పలు కార్యక్రమాలు జరుగుతాయని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్, తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునా యుడులు తెలిపారు. శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణములో పాల్గొనే భక్తులు 500/రూపాయలు రుసుము చెల్లించి గోత్రనామములతో పేర్లను నమోదు చేయించు కోవాలని కోరా రు. శ్రీవెంకటేశ్వరస్వామి దివ్య కళ్యా ణ మహోత్సవము కార్యక్రమమును పాశీచరాత్రా గమ ప్రతిష్టానాపాచార్య శ్రీ మాన్ జొన్నాడ భట్టరుహరికృష్ణ మాచార్యులు, శ్రీమాన్ రేజేటి పార్థసా రధాచార్యులు, ఆలయ ప్రధాన అర్చ కులు శ్రీమాన్ వి వి అప్పలాచార్య లు, వి వి శశిధర్ ఆధ్వర్యంలో పాణి గ్రహణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ కోరారు.

## షాలేం చర్చిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండలోని షాలేం మిషన్ చర్చి వడమ కాలనీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు, ఎస్ఐ డోల వెంకన్న ఈ శిభిరాలను ప్రారంభించారు. రాగోలులోని జెమ్స్ ఆసుపత్రి ,సతీష్ తో కలిసి గుండె, కన్ను, ఎముకలు మరియు జనరల్ సంబందించిన చికిత్సలు ఈ వైద్య శిభిరంలో నిర్వహించారు. అవసరమైన వారికి ఈసీజీ, మరియు 2ఈ ఎకో లాంటి అదునాతన పరీక్షలను పేదలకు ఉచితంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు వృద్ధులు మహిళలు పాల్గొని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు అనంతరం చర్చి పాస్టర్ జాన్ పాల్ మాట్లాడుతూ యేసు ప్రభువు వారి ఆజ్ఞ మేరకు భవిష్యత్తులో మరిన్ని ఇటువంటి వైద్య శిభిరాలు నిర్వహించి తమకు తోచినంతగా పేదలకు సహాయం చేసే ఆలోచనలో ఉన్నట్టు షాలేం మిషన్ చర్చి నిర్వాహకులు జి.జాన్ పాల్, సంఘస్తులు తెలియజేసారు.

## కొత్తూరు సమస్యలు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి

**ఏగిరెడ్డి తిరుపతి నాయుడు, ద్వారపురెడ్డి శంకర్రావులు**
**టిడిపి నాయకులు పెద్దింటి శ్రీధర్, సింహాచలంనాయుడు, సింహాచలం**



**గరుగుబిల్లి, జనవరి 25, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని కొత్తూరు గ్రామానికి చెందిన పలు సమస్యలను పరిష్కరించాలని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని గ్రామానికి చెందిన అక్షయ ఫౌండేషన్ చైర్మన్ యేగిరెడ్డి తిరుపతినాయుడు, అక్షయ ఫౌండేషన్ డైరెక్టర్ ద్వారపురెడ్డి శంకర్రావు(రమేష్)తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, యేగిరెడ్డి సింహాచలం నాయుడులు కోరారు. ఈమేరకు ఆదివారం గుమ్మలక్ష్మీపురంలోని క్యాంపు కార్యాలయంలో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని కొత్తూరు గ్రామానికి చెందిన అక్షయ ఫౌండేషన్ చైర్మన్ యేగిరెడ్డి తిరుపతినాయుడు, అక్షయ ఫౌండేషన్ డైరెక్టర్ ద్వారపురెడ్డి శంకర్రావు(రమేష్), తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, యేగిరెడ్డి సింహాచలంనాయుడు ద్వారపురెడ్డి సింహాచలంలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కొత్తూరు గ్రామానికి సంభందించిన పలు సమస్యలు పరిష్కరించాలని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి అక్షయ ఫౌండేషన్ చైర్మన్ యేగిరెడ్డి తిరుపతినాయుడు, అక్షయ ఫౌండేషన్ డైరెక్టర్ ద్వారపురెడ్డి శంకర్రావు(రమేష్), తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, యేగిరెడ్డి సింహాచలంనాయుడు, ద్వారపురెడ్డి సింహాచలంలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామానికి చెందిన పలు సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలియజేశారు. అనంతరం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని అక్షయ ఫౌండేషన్ చైర్మన్ యేగిరెడ్డి తిరుపతి నాయుడు, ద్వారపురెడ్డి శంకర్రావు(రమేష్)లు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, యేగిరెడ్డి సింహాచలంనాయుడు, ద్వారపురెడ్డి సింహాచలం తదితరులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి అక్షయ ఫౌండేషన్ చైర్మన్ యేగిరెడ్డి తిరుపతినాయుడు, అక్షయ ఫౌండేషన్ డైరెక్టర్ ద్వారపురెడ్డి శంకర్రావు(రమేష్) తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, యేగిరెడ్డి సింహాచలంనాయుడు తోపాటు ద్వారపురెడ్డి సింహాచలంలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవనోపాధికి కమ్యూనిటీ శిక్షణ కార్యక్రమాలు : డిఆర్‌డిఏ ప్రాజెక్టు అధికారి ఎం.సుధారాణి








**పార్వతీపురం, జనవరి 25, మేజర్ న్యూస్ :** మహిళలు కు జీవనోపాధి పెంపొందించేందుకు కమ్యూనిటీ శిక్షణకేంద్రం కార్యక్రమంను ప్రారంబిస్తున్నట్లు డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ అధికారి యం సుధారాణి పేర్కొన్నారు. ఆదివారం పార్వతీపురం మండల సమాఖ్య కార్యాలయం దగ్గర సీఎం టిసి సెంటర్‌ను పిడిడి ఆర్‌డిఏ ఎం.సుధారాణి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందులో సభ్యులకు జీవనోపాధి కల్పన స్కిల్ డెవలప్మెంట్ ఉత్పత్తి రంగాలు ఎంటర్ ఎంటర్ పెన్యూర్లు వివిధ రకాల శిక్షణాలు ఇక్కడ ఇవ్వడం జరుగుతుందని వాటిని వినియోగించు కోవాలని తెలియజేయడం జరిగింది ఈ ఉపాధి అవకాశాలవలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆమె ఈ సందర్భంగా తెలియజేసారు. ఇందులో డీపీఎంలు మరియు జిల్లా సమాఖ్య మండల సమైక్య సభ్యులు విఓఏలు పాల్గొన్నారు.

# పెద్ద కలలు కనండి.. సమాజ మార్పులో భాగస్వాములు అవ్వండి

**– ప్రజాస్వామ్యానికి ఓటే కీలకం – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి**




**పార్వతీపురం, జనవరి 25: మేజర్ న్యూస్ :** దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆర్ సీఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టరేట్ వరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్లకార్డులను ప్రదర్శించి ఓటు హక్కు కాదు మన బాధ్యత కూడా, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదాలతో విద్యార్థినీ, విద్యార్థులు చైతన్య ర్యాలీని నిర్వహించారు. అనంతరం సభా వేదిక వద్ద అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు గురించి ముందే అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటును అమ్ముకోకుండా ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కనీసం ఒక్క కుటుంబానికైనా ఓటు విలువను వివరించాలని కోరారు.?విద్యార్థులు కేవలం డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని మాత్రమే కాకుండా, దేశాన్ని నడిపించే నాయకులు కావాలని కూడా కలలు కనాలని పిలుపునిచ్చారు. అనుకుంటేనే ఏదైనా సాధ్యమవుతుంది" అని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. దేశంలో ప్రతి ఏటా 80 లక్షల మంది డిగ్రీ పూర్తి చేస్తున్నా, ఐఏఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలకు కేవలం 5 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేస్తున్నారని, మిగిలిన వారంతా కనీసం ప్రయత్నం చేయకుండానే ఓటమిని ఒప్పేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయం అంటే భయం వదిలి, ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని, ప్రజల మెప్పు పొందితే ఎవరైనా ప్రజాప్రతినిధులు కావచ్చున్నారు.యువత ఓటు హక్కు నమోదుతో పాటు ఓటు హక్కు లేని వారికి ఓటరుగా నమోదు చేయడంలో భాగస్వా మ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యం పరిడవిల్లాలని ఆకాంక్షించారు.

అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. కొత్త ఓటర్ల నమోదులో సమర్ధవంతంగా పనిచేసిన బిఎల్బలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్,



వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అంద జేశారు.మహాత్మా జ్యోతి రావ్ పూలె బి సి వెల్ఫర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు ఓటు హక్కు ప్రాధాన్యత వివరిస్తూ ఒక నాటిక ప్రదర్శించారు. జూనియర్ కళాశాల విద్యార్థినులు వాసవి, మోనికా వైష్ణవి ఓటు హక్కు యొక్క ప్రముఖ్యత వివరించారు.కార్యక్రమంలో పార్వతీపురం పాలకొండ సబ్ కలెక్టర్లు వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్,జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, వివిధ శాఖల జిల్లా అధికారులు తహశీల్దార్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మహా భాగవత సప్తహా కార్యక్రమం

**– ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామ్మో హనరావు మాస్టారు ఆశీస్సులతో భాగవతోత్తములుచే భాగవత సప్తాహ కార్యక్రమం**



పాలకొండ/గరుగుబిల్లి, జనవరి 21, మేజర్ న్యూస్:పాలకొండలోని నాగవంశపు వీధిలోని శ్రీసీతారామ చంద్రమూర్తి ఆలయం లో శ్రీరామా లయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా భాగవత సప్తహము మరియు పారాయణం కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈమేరకు శ్రీమహా భాగవత సప్తాహ పారా యణ కార్యక్రమం ప్రముఖ ఆధ్యా త్మిక వేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు సంపూర్ణ ఆశీస్సులతో నిర్వహిస్తున్నారు.మహా భాగవత సప్తాహ పారాయణం కార్య క్రమమును విశాఖపట్నంకు చెందిన గాయత్రీ ఉపాసకులు బ్రహ్మశ్రీ శంభాన హేమసుందరాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతోంది.

ఈమేరకు ఆదివారం నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు భాగవ తోత్తములచే భాగవత సప్తాహ పారాయణ కార్య క్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ప్రారంభం రోజైన ఆదివారం ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకముతో భాగవత సప్తాహం కార్యక్రమంను ప్రారంభించారు.ప్రతిరోజు మధ్యాహ్నము మరి యు సాయం కాలం పాలకొండకు చెందిన భగవద్గీత ఉపాసకులు జడ్డు జగ్గారావు, శ్రీసత్య సాయి ప్రతినిధి ఎన్ వి రమణ, మజ్జి శంకర్రావులచే ఆధ్యాత్మిక ప్రవచనములు ప్రవచించ నున్నారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారు భక్తులు ఉద్దేశించి ప్రవచించారు. నేటి కలియుగములో ధర్మము నశిస్తున్న తరుణంలో సప్తాహ భాగవత పారా యణం శ్రవణమువలన ప్రజలంద రిలో సద్బుద్ధి, కృష్ణభక్తి, ముక్తి లభిస్తుందని అలాగే ధర్మ పరిరక్షణ సుగమం అవు తుందనే సదుద్దేశంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు.అదే విధంగా పాలకొండలోని శ్రీవరసిద్ధి వినాయక ఆలయం లో రథసప్తమి సందర్భంగా నిర్వ హించిన సౌర హోమములో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**– టిడిపి నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు**

**– పాల్గొన్న జనసేన పార్టీ కన్వీనర్ బోన శివ తదితరులు**



**గరుగుబిల్లి, జనవరి 25 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు,మండల జనసేన పార్టీ కన్వీనర్ బోను శివ,బి ఎల్ వో లు తదితరులు ఓటు యొక్క ఆవశ్యకత తెలియజేసేందుకు మాన వహారం నిర్వహించడంతోపాటు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారా యణ మాస్టారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రా యుధము లాంటిదని పేర్కొన్నారు.అదే విధంగా దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొన్నా రు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకో వాలని కోరారు.మండల జనసేన పార్టీ కన్వీనర్ బోను శివ మాట్లా డుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు పౌరుల బాధ్య తలను గుర్తు చేసి స్ఫూర్తిని నింపేం దుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమమును నిర్వహిం చుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్ర మంలో సచివాలయం సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోలమాంబ కారు గేద ఉత్సవం

**– మోహినీ అవతారమే అమ్మవారి కారు గేదె వాలకం**

**– నేడు పోలమాంబ తొలి యేళ్ల ఉత్సవం**



**మక్కువ, జనవరి 25, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాత గాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా ఆదివారం కారు గేదె ఘనంగా నిర్వహిం చారు. పూర్వాచరం ప్రకారం శ్రీ పోల మాంబ అమ్మవారి తొలి ఏళ్ల ఉత్సవం ముందు ఆదివారం రాత్రి కారు గేదే వాలకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీ పోలమాంబ తమ అవతారాలలో ఒకటైనా మోహినీ అవతారం కూడా ఒకటిగా ఈ ప్రాంతీయులు చెప్పుకుంటారు. ఈ ప్రాంతాన్ని చిన్నాభిన్నం చేసి, రాక్షస క్రీడలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే మహిషాసురుడనే రాక్షసుని గర్వం అనిచేందుకే, శ్రీ పోలమాంబ అమ్మవారు మోహినీ అవతారం ఎత్తారని మరో కథనం. ఈ కథనానికి అనుగుణంగా ఆదివారం రాత్రి అమ్మవారి ఘటాల ముందు కారు గేదెల వాలకాన్ని ఉపవాస దీక్షతో ప్రదర్శిస్తారు. పూర్వము దండకారణ్య ప్రాంతం లో మహిషాసురుడు అనే రాక్షసుడు, శంబర ప్రాంత ప్రజలను చిత్రహింసలకు గురి చేసే వాడట. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలు ఈతి బాధలను గుర్తించిన , శ్రీ పోలమాంబ అమ్మవారు మహిషాసురుని మదాన్ని అణచివేసేందుకు, మోహినీ అవతారం ఎత్తారు. మహిషాసురుడు అనే రాక్షసుడు దున్నపోతు అవతారం, గేదె అవతారంలో గ్రామాలపై పడి ప్రజలను చిత్రహింసలకు గురి చేసే వాడట. ఈ నేపథ్యంలో మహిసాసురుని గర్వాన్ని అనిచేందుకు అమ్మవారు మోహినీ అవతారం ఎత్తారు అట. మోహినీ అవతారంలో అమ్మవారు, మహిషాసురుని గర్భాన్ని అనచడంతో, మహిషాసురుడు అమ్మవారి పాదాక్రాంతుడై, తను చేసిన తప్పును క్షమించమని అమ్మవారిని వేడుకొనేనట. ఆ రోజు నుంచి ఈ ప్రాంతానికి మహిషాసురుడనే రాక్షసుని పీడ విరగడయింది. ఈ నేపథ్యంలోనే జాతర సమయంలో ఆదివారం నాటి రాత్రి అమ్మవారి ముందు కారు గేదెల వాలకాన్ని ఉపవాస దీక్షలతో ప్రదర్శిస్తారు.

## వస్తుమార్పిడితో చెత్త కొనుగోలు : డీపీఓ



**చీపురుపల్లి జనవరి 25 (మేజర్ న్యూస్) :** గ్రామాల్లో వస్తుమార్పిడి ద్వారా చెత్త కొనుగోలు చేసే విధానం అమలు చేస్తున్నట్టు జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు తెలిపారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ రథానికి ఎంపిక చేసిన వాహనాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు స్వచ్ఛ రథానికి చేయాల్సిన మార్పులను అధికారులకు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో నియోజకవర్గంలో ఒక మండలానికి వాహనం కేటాయించడం జరిగిందని, మండల పరిషత్ కు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం లేదంటే పారిశుధ్య నిధులు ద్వారా వాహన నిర్వహణకు ప్రతి నెల రూ. 25 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నెలలో 25 రోజుల పాటు ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకి రెండు వందల కిలోల చెత్తను సేకరించాలని, అందుకు ప్రతిగా నిరుపయోగ వస్తువులు, చెత్తలు ఇచ్చిన వారికి అవసరమైన నిత్యవసర వస్తువులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామస్తుల అవసరాల మేరకు వాహన చోదకుడు నిత్యావసర వస్తువులను సమకూర్చుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మార్చి నెలాఖరునాటికి అన్ని మండలాలకు దీన్ని విస్తరిస్తామని చెప్పారు. కాగా జిల్లాలో 13 మేజర్ పంచాయతీల్లో కూడా స్వచ్ఛరథం ఏర్పాటు చేసే అవకాశం ఉందని చెప్పారు. ఈయన వెంట చీపురుపల్లి డిప్యూటీ ఎంపిడివో ఎన్ అప్పల నాయుడు, ఇప్పిలి అనంతం, సీదర్ల ఈశ్వరరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఓటరుగా నమోదు కావడం బాధ్యత



**చీపురుపల్లి జనవరి 25 మేజర్ న్యూస్ :** దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా నమోదు కావాలని ఆర్డీవో జి.వి.సత్యవాణి అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గము యొక్క ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లకు ఓటర్ కార్డులు అందించారు. పీడబ్ల్యుడి ఓటర్లను, సీనియర్ సిటిజెన్ ఓటర్లను సత్కరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవంకు సంబంధించి నిర్వహించిన వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్, రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.ధర్మ రాజు, ఎన్నికల సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాత రేగులో వృద్ధుడుపై హత్య





**రామభద్రపురం జనవరి 25 (.మేజర్ న్యూస్) :** మండల పరిధిలో పాతరేగ గ్రామానికి చెందిన వృద్ధుడిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి కొట్టినట్టు ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు. గ్రామంలో నివసిస్తున్న యాసర్ల సింహాచలం (70) అదే గ్రామానికి చెందిన పెద్దింటి తిరుపతి శనివారం రాత్రి కొట్లాటలో తోసివేయడంతో సింహాచలం మంచినీటి దిమ్మమీద పడిపోవడంతో తలకి బలమైన గాయాలు తగలెయ్యని ఆదివారం తెల్లవారుజామున సింహాచలం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు బంధువు అవుగడ్డి నారాయణస్వామి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏయస్ఐ అప్పారావు .సిబ్బంది వెళ్లి విచారణ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఐ విక్రమరావుకు 2026 ఎం.ఎం.ఎస్ అవార్డ్..!

**– రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించిన కేంద్ర హోం శాఖ.. – రాష్ట్రం నుంచి ఎంపికైన 15 మందిలో తొలి స్థానం..**



**విజయనగరం, జనవరి 25 మేజర్ న్యూస్ :** ఎస్ఐ కామవరపు విక్రమరావు..! ఉమ్మడి విజయనగరం జిల్లా పోలీస్ శాఖలో, విశాఖ పోలీస్ రేంజ్ లోనూ కొత్తగా పరిచయం చేయనక్కర్లేని ఉన్నత గుర్తింపు ఉన్న సమర్థత గల మంచి పోలీస్ అధికారి. బ్రిటిష్ కాలం నుంచి పోలీస్ శాఖలో పని చేసి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంచి పోలీస్ అధికారి (సబ్ ఇన్స్పెక్టర్) గా గుర్తింపు పొందిన తన తండ్రి కీర్తి శేషులు కామవరపు వెంకటరావు వారసత్వంలో నుంచి వచ్చిన ఉత్తమ పోలీస్ అధికారి ఎస్సై విక్రమ రావ్. విధి నిర్వహణలో ఆయన సమర్థత, నీతి, నిజాయితీ, అంకిత భావం, సమాజంలో ఆయన ఉన్నత వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకున్న స్నేహపూర్వక సేవా గుణం..వంటి మేలి కలయికలు ఆయన్ని పోలీస్ శాఖలో ఒక మంచి పోలీస్ అధికారిగా నిలబెట్టాయి. ఆ ప్రత్యేకతలను గుర్తిస్తూ స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు ఎన్నో అవార్డులు, పురస్కారాలు ఇస్తూ సన్మాన, సత్కార్యాలు చేశాయి. విధి నిర్వహణలో పోలీస్ శాఖకు ఆయన అందిస్తున్న సమర్థవంతమైన సేవలను గుర్తిస్తూ పోలీస్ ఉన్నతాధికారుల సిఫార్సుల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవార్డులు, పురస్కారాలు అందుకున్న ఎస్సై విక్రమ రావు తాజాగా దేశంలో అత్యంత ప్రముఖమైన "2026 మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్(ఎం.ఎం.ఎస్)" కు భారత రాష్ట్రపతి ఎంపిక చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ హోం అఫ్ఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ డీ కే ఘోష్ ఈ మేరకు ఆదివారం ఈ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం నుంచి ఎంపికైన 15 మందిలో మొదటి స్థానంలో ఎస్సై విక్రమ రావు నిలిచారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని పోలీస్ శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి స్పెషల్ బ్రాంచ్, ఇంటిలిజెన్స్ విభాగాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన విక్రమ రావు ప్రస్తుతం విజయనగరం డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నారు.

**సమర్థ విధి నిర్వహణలో..!**

విధుల్లో నిజాయితీగా, అంకిత భావంతో పనిచేసే విక్రమ రావు సంచలన కేసులు చేధనలోనూ తన సమర్థతను చూపిస్తూ పోలీస్ ఉన్నత అధికారులచే ప్రత్యేక గుర్తింపును పొందుకున్నారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విజయవాడ కనక దుర్గమ్మ కిరీటం దొంగిలించిన కేసులో కరుడు గట్టిన నేరస్తుడైన ప్రకాష్ కుమార్ సాహు ను ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని భిలాయిలో అరెస్ట్ చేసి నాటి రాష్ట్ర ప్రభుత్వంచే ప్రశంసలు అందుకున్నారు. ఈ కేసును తొలుత విజయవాడ పోలీసు శాఖ, తర్వాత సీఐడీ దర్యాప్తు చేసినా, నేరస్తుడిని పట్టుకోలేకపోయారు. అప్పట్లో పార్వతీపురం పోలీసు సర్కిల్ రైటర్ గా విధులు నిర్వర్తిస్తున్న విక్రమరావు ఈ కేసుపై ఆసక్తి కనబరచి, నేరస్తుడిని పట్టుకుని గొప్ప అచీవ్మెంట్ అందుకున్నారు. అదేవిధంగా 2012 లో పార్వతీపురంలో ఒక జ్యూలరీ షాప్ యజమానిని కత్తితో పొడిచి, నగలు చోరీ చేసిన పార్థీ గ్యాంగ్, సోంపేటలోనూ అదే తరహాలో ఇద్దరిని హత్య చేసి చోరికి పాల్పడ్డారు. కరుడుగట్టిన ఈ పార్థీ గ్యాంగ్ లోని కీలకమైన నేరస్తుడు సంజయ్ ఖాలేను మహారాష్ట్ర నాగపూర్ కి సమీపంలోని సందువాడ్ లో అరెస్ట్ చేసిన విక్రమ్ రావు సమర్థతను రాష్ట్ర పోలీస్ శాఖ మరోసారి గుర్తించి ప్రశంసించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కరీంనగర్, చింతపల్లి, జీకే వీధి వంటి నక్సల్స్ ప్రాంతాల్లోని మూడు క్యాంప్ ల్లో పనిచేసిన విక్రమరావు విధి నిర్వహణలో తన సమర్థతను కనబరిచారు. పోలీస్ శాఖలో ఆయనకున్న గుర్తింపు, నిజాయితీ, సహ సిబ్బందితో ఉన్న స్నేహ సంబంధాల వల్ల డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీసర్సర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గానూ ఏకగ్రీవంగా ఎన్నికై పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తూ ఎనలేని సేవలందించారు.

**అవార్డులు-పురస్కారాలు :**

పోలీస్ శాఖలో ఎస్సై విక్రమ రావు అందించిన సమర్థవంతమైన సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ పోలీస్ సేవా పతకాన్ని అందించగా, 2025కు గాను భారత మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్ చే అతి ఉత్కృష్ట మెడల్ వరించింది. తన సర్వీస్ కాలంలో ఇప్పటి వరకు 28 క్యాష్ రివార్డులు, 10 గుడ్ సర్వీస్ ఎంట్రీలు, 13 ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్సై విక్రమ రావు తాజాగా భారత రాష్ట్రపతిచే అత్యున్నతమైన 'మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్(ఎంఎంఎస్)' కు ఎంపిక కావడం గొప్ప అచీవ్మెంట్ గా చెప్పుకోవచ్చు.

**సామాజిక సేవా పురస్కారాలు..!**

తన వంతు బాధ్యతగా మానవత్వంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వర్తించే విక్రమ రావు తాను పని చేసే చోట ప్రజలతోనూ మంచి సత్సంబంధాలు కలిగి ఉండేవారు. నేత్రదానం, రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు ద్వారా ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ విశాఖ మదర్ థెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు 2008 లో 'ఆణిముత్యం' అనే ఉగాది పురస్కారం అందించి సత్కరించింది. డాక్టర్ సుబ్బిరామి రెడ్డి కళా పీఠం వారు రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించింది. ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రముఖ సినీ గాయకులు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సత్కారం పొందారు. లైన్స్ క్లబ్ వారిచే ఉత్తమ పోలీస్ అధికారిగా సత్కారం అందుకున్నారు. బొబ్బిలి అభిమాని ఫౌండేషన్ వారిచే సేవా శ్రీ అవార్డును పొందుకున్నారు. పార్వతీపురం సూర్య పీఠం వారిచే పౌర సన్మానం, అమలాపురం అభ్యుదయ కళానికేతన్ వారిచే ఉత్తమ అధికారి అవార్డులను అందుకున్నారు. అత్యున్నత పురస్కారానికి ఎంపికైన ఎస్సై విక్రమ రావుకు అభినందనలు వెల్లువెత్తాయి. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సహచరులు, సిబ్బంది, అభిమానులు విక్రమ రావుకు శుభాకాంక్షలు తెలియచేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిసమావేశం



**మెంటాడ జనవరి 25:-మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగడితూ, ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) మెంటాడ మండలంలో సమరశంఖం పూరించింది. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు రాయిపల్లి రామారావు అధ్యక్షతన ఇద్దన వలస పార్టీ కార్యాలయంలోజరిగిన విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహంగా సాగింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశానికి ముఖ్య,అతిథులుగా హాజరైన, మాజీ డిప్యూటీ సీఎం పిడిక రాజన్న ధోర మరియు రాష్ట్ర వైసిపి కార్యదర్శి విజయనగరం జడ్పీ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడు మాట్లాడారు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గళమెత్తాలని, పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు. వైసీపీ ఎల్లప్పుడూ ప్రజాపక్షమేనని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఆపేది లేదని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు పొట్టంగి దుర్గ జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర్ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామస్థాయి సీనియర్ నాయకులు తదితర నాయకులుపాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**లక్కవరపు కోట జనవరి 25 (మేజర్ న్యూస్) :** మండలం లోని మహాత్మా జ్యోతి భా పూలే బి సి బాలికల పాఠశాలలో ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో అలాగే ఉపాధ్యాయినిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా ఓటు హక్కు యొక్క గొప్ప తనము 2026 లో ఓటర్ దినోత్సవ తీమ్ కోసం వివరించి ఓటు హక్కు ని ఏ విదంగా వినియోగిస్తే ప్రజాస్వామ్యం రక్షింప బడుతుందో వివరించారు ఓటు హక్కు 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి వస్తుంది అని ఈ హక్కు ని వినియోగించి మంచి వ్యక్తులను ఎన్నుకుంటే ప్రజలు మంచి పాలన అందుకుంటారు అని లేదు అంటే చెడ్డ వ్యక్తులు నాయకులు గా వచ్చి సమాజం లో అందరు ఇబ్బంది పడతారు అని సూచనలు చేశారు.

# ఓటు హక్కు సద్వినియోగమే ప్రజాస్వామ్య విజయం

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత




**నరసన్నపేట, జనవరి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. రాజనీతి శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్య విజయానికి మూల స్తంభం అని, 18 సంవత్సరాలు నిండిన వారంతా ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో పాల్గొని స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య విజయానికి ఇది అత్యవసరమని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత అన్నారు. రాజ నీతి శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశం, స్వతంత్ర ఎన్నికల కమిషన్ కలిగి ప్రజాస్వామ్య దేశముగా విజయవంతంగా నడపబడుతుందని, ప్రతి ఓటరు ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొనేటట్టు చట్టం చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి, భారత రాజ్యాంగం కల్పించిన రాజకీయ హక్కు అయిన ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యంలో బాధ్యతతో కూడిన భాగస్వామ్యం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అనంతరము విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించి బహుమతులు అందజేశారు. అధ్యాపకులకు రవికుమార్, అన్నాజీ రావు, నాగరాజు, డిల్లేశ్వరరావు, పవిత్ర, శ్రీవిద్య, పూజా భరద్వాజ్, త్రినాధరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్టూరు వేణుగోపాల స్వామి కి తిరువీధి

### - చక్ర తీర్ధానికి హాజరైన దేశం నేత గెద్దవలస



**కొత్తూరు, జనవరి 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు లో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ని తిరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి మాఘ సుద్ద పంచమి సందర్భంగా తిరువీధి అనంతరం చక్ర తీర్ధ స్నాన మాచరించాసారు. వేద మంత్రోచ్ఛరణల తో స్వామి వారినియి అలంకరణ చేసిప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం తర్వాత అన్నప్రసాదానికి మెట్టూరు తో సహా పలు ప్రాంతాల నుండి భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దేశం నేతలు గెడ్డవలస కమలాకరరావు, అరు బోలు దశరథరావు హాజరయ్యారు.అన్నెపు పాండు రంగనాదం ఆలయ ధర్మ కర్త పాల్గొన్నారు. వేణుగోపాల స్వామి ఆలయం లో గ్రామస్తులు ఆధ్వర్యంలో మూడురోజులు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే క్యూ లైన్ల పరిస్థితి పర్యవేక్షించిన ఐజి, ఎస్పీ...



**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్:** రథసప్తమి వేడుకల సందర్భంగా అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల సహాయంతో క్యూ లైన్లలో భక్తుల సరళి, భక్తుల రద్దీ పరిస్థితి, క్రౌడ్ నియంత్రణ తదితర అంశాలను విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా, క్రమబద్ధంగా దర్శనం కల్పించేందుకు అవసరమైన సూచనలు అధికారులకు, సిబ్బందికి అందజేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో వేడుకలు సాగేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తోంది.

## వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ...



**నరసన్నపేట, జనవరి 25, మేజర్‌న్యూస్:** మడపాం ఆంజనేయస్వామి విగ్రహ 4 వ వార్షికోత్సవ ము సందర్భంగా ఆదివారం విగ్రహ ప్రాంగణంలో విగ్రహ అభివృద్ధికి ముద్రించిన కరపత్రాన్ని మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ధర్మాన ప్రసాదరావు లు సంయుక్తంగా ఆవిష్కరించారు. విగ్రహ అభివృద్ధికి నూతనంగా స్థాపించిన శ్రీ రామభక్త హనుమాన్ చారిటబుల్ ట్రస్ట్ (రి అశీ 11/2025) ఆధ్వర్యంలో కరపత్రం ముద్రించారు.ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ హై వే పై ప్రయానించే టూరిస్టులు కూడా ఇక్కడ కు వచ్చి దర్శించుకునేలా సౌకర్యాలు పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్, ట్రస్ట్ చైర్మన్ తంగుడు జోగారావు, ట్రస్టీలు బి ఈశ్వరరావు, సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి, పొట్నూరు నీలం ,పి ఆర్ ఓ, సదాశివుని క్రిష్ణ, జాయి శేషు, మల్లేసు, అప్పలనాయిడు, తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడిన గురుకుల విద్యార్థి

### - కేజీహెచ్ లో వైద్య పరీక్షలు

**దేవరాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి డా. బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న కె. దుర్గా ప్రసాదు ఆదివారం వేకువఝామున ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే సహచర విద్యార్థులు కేకలు వెయ్యడంతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమయ్యారు.. తీవ్రంగా గాయపడిన అతడిని కేజీహెచ్ కి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు సహచర విద్యార్థుల కథనం ప్రకారం రెండవ అంతస్తులోని అందరితో కలిసి నిద్రపోయిన దుర్గాప్రసాదుకి వేకువఝాము 4 గంటల ప్రాంతంలో మెలకువ వచ్చింది. నిద్రలేచిన అతడు మొదటి అంతస్తులోని గదికి వెళ్లి ఎంతసేపు తలుపు కొట్టినా తలుపు తియ్యలేదు. దీంతో వెనుకనున్న కిటికీలో నుంచి వారిని పిలవడం కోసం గోడ ఎక్కేందుకు ప్రయత్నం చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతని కుడి కాలు తుంటి ఎముక విరిగిపోయింది. కెజీహెచ్ లో చికిత్సపొందుతున్న దుర్గాప్రసాదుని ఉమ్మడి విశాఖ జిల్లా గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ అధికారిణి జి.గ్రేస్, తెనుగుపూడి గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్ పరామర్శించారు. అతడికి మెరుగైన చికిత్స చేయిస్తామని విద్యార్థి తల్లిదండ్రులకు వారు భరోసా ఇచ్చారు.

## ఆమదాలవలస పట్టణానికి కొత్త సబ్ స్టేషన్ మంజూరు

### - వివరాలు తెలిపిన ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి పరిధిలో కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస పట్టణం జగ్గుశాస్త్రులపేటలో రూ. 3.86 కోట్ల వ్యయంతో 33/11 కే. వీ సబ్ స్టేషన్ సకాలంలో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కొత్త సబ్ స్టేషన్ నిర్మాణం వలన పట్టణంలో ఉన్న వివిధ వార్డులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ఈ నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆడపిల్లల పట్ల సమానత్వం గౌరవం ఉండాలి

### - నైస్ పౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**రణస్థలం, జనవరి 25, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం పైడీబీమవరం పంచాయితీ పరిధిలోని వరిశం గ్రామంలో శనివారం ఎంపీపీ స్కూలు నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స శక్తీ బాలిక –స శక్తి సమాజాం అంటు బాలికలు హక్కుల పై మరియు బాలికల విద్యా ,సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించాలి మరియు నాయకత్వం నైపుణ్యం అభివృద్ధి సాధించడం లో ఇంకా ముందుకు వెళ్ళాలి ఆడపిల్ల పట్ల గౌరవం మరియు సమానతత్వం ఉండలి నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రవితేజా, నైస్ ఫౌండేషన్ బృందం మరియు ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు జె. సూరిబాబు, కే.కల్పన, వై . శ్రీనివాసరావు కె. శ్రీను మరియు అంగన్వాడి సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో రథసప్తమి వేడుకలు



**సరుబుజ్జిలి, జనవరి 25, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రెండో అరసవెల్లిగా పేరుందిన ఈ దేవాలయానికి ఉదయం నుంచి భక్తులు స్వామి వారి దర్శనం కోసం పోటెత్తారు. ఆలయ అర్చకులు బంకుపల్లి గోపాల శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు నిజరూప దర్శనం కల్పించారు. స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, సూర్య నమస్కారాలు, స్వామి అలంకరణ, సర్వదర్శనములు భక్తులకు కల్పించారు. స్వామి వారి నిజరూప దర్శనం భక్తులకు కావడంతో ఆలయం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ పూజా కార్యక్రమాలకు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



**అచ్యుతాపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి సూపర్వైజర్ జి సుహాసిని అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో 9, 10 తరగతి విద్యార్థులకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన లోపం వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పరిశుభ్రత, పౌష్టికాహారం పై కుడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు అంగన్వాడీ టీచర్ల, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. డాక్టర్ లిఖిత మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, చదవుపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేవన్ సంధ్య భార్గవి, అంగన్వాడీ సిబ్బంది మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణపర్తిలో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్



**మునగపాక, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి గ్రామ శివార్ల తోటలో ఆదివారం పేకాట ఆడుతున్న ముగ్గురిని ఎస్సై పి ప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు, ఎస్సై పి ప్రసాదరావు, మిత్ర బృందంతో చాకచక్యంగా వారిని పట్టుకుని వారి వద్ద నుంచి రూపాయలు 9570/ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఎస్ఐ పి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఎవరైనా జూదం , గులాట, కోడిపందాలు, నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు జడ్పిటిసి శంకుస్థాపన



**మునగపాక, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామపంచాయతీ పరిధిలో 11వ వార్డులో ఎంపీటీసీ నిధులు మరియు పంచాయతీ నిధుల నుండి లక్ష 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు నకు ఆదివారం జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరిస్తున్నందున, అభివృద్ధి చెందుతుందని, మారుమూల ప్రాంతాలలో సైతం సీసీ రోడ్డు నిర్మించుకొని మునగపాక పంచాయతీ అభివృద్ధిలో నడుస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొగడ కుర్తి గణేష్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పెంటకోట సత్యనారాయణ, విల్లూరి శంకరమనాయుడు,బలిరెడ్డి సూరి అప్పారావు గ్రామ పెద్దలు కర్రీ కోటి, ఆదారి రాజు, కర్రీ లక్ష్మణ,దాడి వీరబాబు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

# రక్షణనిచ్చే రాజ్యాంగం!




**- 26 జనవరి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా**

భారతజాతికంతటికీ అతి ముఖ్యమైన, ఘనమైన పండుగలు రెండు. అవి ఒకటి– భారత స్వాతంత్ర్య దినోత్సవం, రెండు– భారత గణతంత్ర దినోత్సవం. స్వాతంత్ర్య సాధన ఒక ఎత్తయితే, స్వాతంత్ర్యా నంతరం ప్రజాస్వామ్యవిధానంలో పాలన జరిగేందుకు వీలుగా వివిధ దేశాలకు చెందిన రాజ్యాంగాలలోని మేలైన అంశాలను స్వీకరించి మనదైన, ప్రత్యేకమైన బృహత్ రాజ్యాంగాన్ని రూపొందించుకోవటం మరొక ఎత్తు. అటువంటి విశిష్టమైన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం. నేడు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా మన రాజ్యాంగ రూపకల్పన నేపథ్యం, రూపొందిన వైనం, మన రాజ్యాంగ విశిష్టతలపై ప్రత్యేక కథనం.. అయిదు వందల సంవత్సరాలు తురుష్కులు, రెండు వందల సంవత్సరాలు ఆంగ్లేయులు మనదేశంలోకి దొడ్డిదారిన ప్రవేశించి, తిష్టవేసి, అక్రమంగా ఆక్రమించుకొని పరిపాలించారు. ఎందరో త్యాగధనుల, మహనీయుల కృషి ఫలితంగా 15 ఆగస్టు 1947 నాడు మనకు స్వాతంత్ర్యం లభించింది. నాటికి మనకు ఒక రాజ్యాంగం అంటూ లేదు. రాజ్యాంగం లేనిది సక్రమంగా పరిపాలన సాగదని గ్రహించి, అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతన కేంద్రమంతి వర్గ సభ్యులు, కొంతమంది మేధావులు సమావేశమై ఓ డ్రాఫ్ట్ కమిటీని 29 ఆగస్టు 1947 నియమించారు. న్యాయశాస్త్రంలో బాగా ఆరితేరిన డా.బి.ఆర్. అంబేద్కర్ ను చైర్మన్ గా, మిగతా అయిదుగురు సభ్యులు అల్లాడి కుప్పుస్వామి అయ్యర్, గోపాలస్వామి అయ్యంగార్, బి.యల్. మిట్టల్, మహ్మద్ తాజుల్లా, డి.పి. ఖైతాన్లతో కమిటీ ఏర్పాటయింది. ఓ ఆరు నెలలు అవగానే బి.యల్. మిట్టల్ రాజీనామాతో మాధవ రావును, ఖైతాన్ మరణంతో టి.టి. కృష్ణమాచారిని నియమించారు. మరికొంత కాలానికి ఒకరు అమెరికా వెళ్లడం, మరొకరు రాజకీయా లలో బిజీ కావడంతో, దక్షిణాదికి చెందిన ఇద్దరు. అప్పుడప్పుడు రాజ్యాంగ రచనలో పాల్గొనడం వల్ల రచనా భారమంత అంబేద్కర్ భుజాలపై పడింది. అంతే కాకుండా మరో మూడు నెలలకు అంబేద్కర్ భార్య చనిపోయింది. రాజ్యాంగ రచన నిలిచిపోతుందనుకున్నారు అందరూ. కానీ తన భార్య మరణించినా కూడా అంబేద్కర్ రచనలో ఏమాత్రం అశ్రద్ధ వహించ లేదు. 24 జనవరి 1949న తొలి ముసాయిదాగా చిత్తుప్రతిని విడుదలచేశారు. దీనిపై వివిధ వర్గాలనుండి 7,635 సవరణలు వచ్చాయి. వీటిలో 2473 సవరణలపై ఉపసంఘం చర్చించింది. ఎంతో మంది మేధావులు, రాజకీయ పండితులు విశ్లేషలు చదివి, చర్చించు కొని, చివరకు 26 నవంబరు, 1949 రోజున రాజ్యాంగాన్ని పరిషత్తు ఆమోదించింది. ఆరోజున 299 మంది సభ్యులకు గాను 284 సభ్యులు సంతకాలు చేశారు. భారత రాష్ట్రపతి కూడా సంతకం చేయడంతో, ఆ రోజునే మనం భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి యేటా జరుపుకుంటున్నాం. మన రాజ్యాంగం రచించడానికి పట్టిన కాలం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు, ఆనాడు మన రాజ్యాంగంలో 395 ప్రకరణ లు, 8 షెడ్యూళ్లు ఉండేవి. ప్రస్తుతం 444 ప్రకరణలతో, 12 షెడ్యూళ్లతో ప్రపంచం లోనే అతిపెద్ద రాజ్యాంగంగా కీర్తింపబడుతోంది. దీన్ని రచించేకాలంలో ప్రపంచం లోని రాజ్యాంగాలని చదివి, వాటిలోని ముఖ్యమైన, ఆమోదయోగ్యమైన, ఆచరణ యోగ్యమైన వాటిని తీసుకోవ డం జరిగింది. మన రాజ్యాంగంపై ఏ చిహ్నం పెట్టాలనే సమస్య ఎదురైంది. ఉత్తరప్రదేశ్లోని సారనాథ్ వద్ద ఉన్న అశోక స్తంభాన్ని జాతీయ చిహ్నంగా తీసుకు న్నాడు. లుగు సింహాలు, ఒక అశ్వం. ఒక ఎద్దు. వీటితోపాలు అశోక చక్రం, సత్యమేవ జయతే.. సూక్తి దానిపై ఉంటాయి. బ్రిటన్ రాజ్యాంగం నుండి పార్లమెంటరీ విధానం వెళ్ల ప్రారసత్వం స్పీకర్ అధికారాలు తీసుకోవడం జరిగింది. అమెరికా రాజ్యాంగం నుండి ప్రాథమిక హక్కు లు, సుప్రీంకోర్టు వ్యవహారాలు, విధి.. విధానాలు, న్యాయమూర్తుల అధికారాలు గ్రహించారు. ఐర్లండు దేశ రాజ్యాంగం నుంచి రాష్ట్రపతి ఎన్నిక విధానం, ఆదేశ సూత్రాలు తీసుకున్నారు. రష్యా నుంచి ప్రాథమిక విధులు, కెనడా నుంచి కేంద్ర రాష్ట్రాల మధ్య ఉండే సంబంధాలను గ్రహించారు. జర్మనీ రాజ్యాంగం నుంచి అత్యవసర పరిస్థితులు వంటివి ఏర్పడినప్పుడు. అవసరమయ్యే ముఖ్యమైన విధి.. విధానాలను గ్రహించడం జరిగింది. ఇలా ఎన్నో దేశాలనుంచి రాజ్యాంగాలను తప్పించుకొని, చదివి, వడబోసి మన రాజ్యాంగాన్ని రూపొందించారు. ఈ రాజ్యాంగం నూతన సమాజ నిర్మాణంలో మనుషులందరూ సమానమేనని, ఏ కులం తక్కువది కాదు అన్ని కులాలు సమానమేనని మనకు తెలియజేస్తుంది. ప్రతి మనిషి ఓటు విలువ సమానమే అనే గొప్ప సిద్ధాంతాన్ని కూడా మనకు ప్రసాదించింది. 26 జనవరి 1950 నాడు గణతంత్ర దినోత్సవం గా ప్రకటించారు. మన భారత రాజ్యాంగాన్ని చదివి, స్థూలంగా అర్థం చేసుకుంటే తెలియవచ్చేది ఏమిటంటే, భారత పౌరులు ప్రజలు సమస్త వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, భాష,ప్రాంతం, సాంస్కృతి, విశ్వాసాలు, ఆచారాలు, వివక్ష లేని, సమాన గౌరవంతో కలిసి మెలిసి జీవించడం మన రాజ్యాంగం మనకు నేర్పుతుంది. ఇంతటి ఘనమైన రాజ్యాంగాన్ని కలిగి ఉండడం మన భారతీయుల అదృష్టం. ఈ 26 జనవరి గణతంత్ర దినోత్సవం రోజు ఎంతో పవిత్రమైంది, ప్రధానమైంది అని చెప్పవచ్చు.

## జగ్గన్నపేట - కాశీ పాలెం పంచాయితీల్లో వైఎస్ఆర్ పార్టీ కీలక సమావేశాలు



అచ్యుతాపురం జనవరి 25 మేజర్ న్యూస్.. ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలోని జగ్గన్నపేట మరియు కాశీ పాలెం పంచాయితీల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీలక సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఎలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మశ్రీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ సమావేశాల్లో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, అచ్యుతాపురం వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు, అలాగే జగ్గన్నపేట--కాశీ పాలెం పంచాయితీలకు అబ్జర్వర్గా వ్యవహరిస్తున్న జగన్నాథపురం ఎంపీటీసీ రావి శోభన్ బాబు పాల్గొని గ్రామస్థాయి పార్టీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. కాశీ పాలెం సర్పంచ్ పీలా నర్సింగరావు, జగ్గన్నపేట సర్పంచ్ కృష్ణల ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన వివిధ కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంపై, ప్రజల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లడంపై చర్చించారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకరరావు సూచనల మేరకు, గౌరవనీయులు ఎక్స్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా, కమిటీల్లో పనిచేస్తున్న ప్రతి సభ్యుడికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు స్పష్టంగా తెలియజేశారు. ఇది పార్టీ కార్యకర్తల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న కీలక నిర్ణయమని నాయకులు పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ పొందేందుకు అవసరమైన సంబంధిత ఫారాలను పూర్తిగా నింపి సమర్పించాలని కమిటీ సభ్యులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందనే నమ్మకం మరింత బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశాల్లో ఆయా గ్రామాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ మరింత పటిష్టంగా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ పార్టీదే విజయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## రామన్నపాలెంలో వైసీపీ ఖాళీ అవాస్తవం



**అచ్యుతాపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** రామన్నపాలెంలో వైసీపీ ఖాళీ అని వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని రామన్నపాలెం వైసీపీ పరిశీలకులు, యువజన విభాగం అధ్యక్షులు కారుకుండి గంగులీ శ్రీను అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు పార్టీని విడిచిపెట్టినంత మాత్రాన రామన్నపాలెంలో వైసీపీకి ఎలాంటి నష్టం జరగలేదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ తరఫున సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను గెలుచుకొని పార్టీ బలం ఏమిటో చూపిస్తామన్నారు.

# నిర్భయంగా ఓటుహక్కు వినియోగించు కోవాలి

## - ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**అరకులోయ, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఓటు హక్కుపై విద్యార్థుల భారీ ర్యాలీ ఓటరు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని పాడేరు రెవిన్యూ డివిజనల్ అధికారి, అరకులోయ ఎలెక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎంవిఎస్.లోకేశ్వరరావు అన్నారు.భారత ఎన్నికల సంఘం పిలుపు మేరకు 28-అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు.ఓటర్ల దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెబుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా ప్రధాన కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ఓటు హక్కును వినియోగించుకుంటామని, ప్రలోభాలకు లొంగకుండా నైతిక విలువలతో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు విశిష్టతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన,చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేశారు.నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను ఈ సందర్భంగా అభినందించారు.ఎన్నో ఏళ్లుగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రజాస్వామ్యానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సీనియర్ సిటిజన్ ఓటర్లను ఈ వేదికపై ఘనంగా సత్కరించారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని యువత నూటికి నూరు శాతం ఓటింగ్ నమోదు చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అరకులోయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లోకేశ్వరరావు మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతి ఓటు ఒక శక్తివంతమైన ఆయుధమన్నారు. ముఖ్యంగా యువత తమ ఓటు హక్కును బాధ్యతగా భావించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం,అరకులోయ తహసీల్దార్ కుమారస్వామి,స్థానిక ఎంపిడిఓ ఎ.లోవరాజు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, నియోజకవర్గ స్థాయి అధికారులు,పాఠశాలల ఉపాధ్యాయులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులను గంజాయి నుంచి కాపాడుకుందాం



**అరకులోయ, జనవరి 25, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ కార్యవర్గం సమావేశం ఆదివారం నిర్వహించారు. యుటిఎఫ్ మొదటి కార్యవర్గ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గంజాయి మహమ్మారిని నిషేధించాలంటూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కె. రఘునాథ్,వి.మహేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు టి. చిట్టిబాబు మాట్లాడుతూ గంజాయి మహమ్మారి నుంచి భావిభారత పౌరులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.గంజాయి ప్రభావం రోజురోజుకీ రాష్ట్రంలో పెరగడమే కాక ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలు సృష్టిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గంజాయి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటి నింపుతుందని,కరోనా మహమ్మారి వారం రోజుల్లో మనుషుల ప్రాణాలను బలి తీసుకుంటే గంజాయి మహమ్మారి మాత్రం చచ్చేదాకా నరకాన్ని చూపుతూ చంపుతుందన్నారు.తన మన అనే విచక్షణ లేకుండా సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహులుగా యువతను మార్చేస్తుందని, పాఠశాలల్లో కళాశాలల్లో చుట్టుప్రక్కల ప్రాంతాలను గంజాయి మాఫియా తమ అడ్డాగా మార్చుకుంటుందని తద్వారా చాలామంది విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారి తమ జీవితాలను సర్వ నాశనం చేసుకుంటున్నారని వారు వాపోయారు.ఈ మేరకు విద్యాసంస్థల పరిసరాలలో గంజాయి విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి సేవించచడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు సూచించారు.ఈ గంజాయి మహమ్మారిని కట్టడి చేసే ప్రక్రియలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని రఘునాథ్,మహేశ్వరరావు, చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు యుటిఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతామణి గణపతి ఆశ్రమంలో ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్‌న్యూస్:** గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి మరియు దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో చింతామణి గణపతి దత్తక్షేత్రం ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా చింతామణి గణపతి నృత్య నీరాజనం కార్యక్రమంలో భాగంగా శ్రీ అక్షయ సేవా సంస్కృతిక అసోసియేషన్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే ప్రదర్శింపబడుతున్న భారతీయ సాంప్రదాయ నృత్య సంగీత జానపద కళా ప్రదర్శనలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ముందుగా గణపతి దత్తక్షేత్రం కమిటీ సభ్యులు రామకృష్ణ ని పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించి ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కళా ప్రదర్శనలో గురువులకు "నాట్య సరస్వతి" శిష్యులకు "నాత్యాభినయత్రి" ప్రతిభా పురస్కారాలు తో సత్కరించి గౌరవించారు. అనంతరం వృత్తి ప్రదర్శనలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలను, సంగీత, జానపద కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం దత్తక్షేత్రంలో ఉచిత దంత వైద్య ఆస్పత్రి ని సందర్శించి అభినందనలు తెలియజేశారు.

# రథసప్తమి సందర్భంగా పోటెత్తిన భక్తులు



**కోటబొమ్మాళి, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఆదివారం రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకోవడానికి కొత్తపేటలో గల శివకేశవ పంచాయతన ఆలయానికీ భక్తులు పోటెత్తారు. కోటబొమ్మాళి మండలంలోని పలు గ్రామాల నుండే కాకుండా పరిసర మండలాల నుంచి సైతం భక్తుల పెద్ద సంఖ్యలో తరలివచ్చి సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. వేకువజాము నుంచే భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రధాన అర్చకులు బి. గౌరీ శంకర్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూజలు జరిపించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం వరకు భక్తులు బారులు తీరారు. భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరగా దర్శనం జరిగే విధంగా పలువురు సేవకుల ద్వారా చర్యలు చేపట్టారు.

# పర్యాటక ప్రాంతం కిటకిట



**దుంబ్రిగుడ, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలో పర్యాటక ప్రాంతమైన చాపరాయి జలపాతంలో ఆదివారం తిలకిత సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పర్యాటకులతో చాపరాయి జలపాతం కిటకిటలాడింది. జలపాతం వద్ద స్నానాలు ఆచరిస్తూ పర్యాటకులు ఆనందంగా గడిపారు. అరకు పినారిలో కూడా అధిక సంఖ్యలో పర్యటకులు సందర్శించి సరదాగా ఫోటోలు తీయించుకుంటూ ఆనందంగా గడిపారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ 4 వ వార్షికోత్సవ వేడుకల్లో ధర్మాన సోదరులు..



**నరసన్నపేట, జనవరి 25, మేజర్‌న్యూస్:** మడపాం పావన వంశధార నది తీరాన వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ 4 వార్షికోత్సవ వేడుకల్లో పెద్దలు ధర్మాన సోదరులు జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి వర్యులు ధర్మాన ప్రసాదరావు లు హాజరైనారు. రామభక్త హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో వేద పురోహితులు పూర్ణ కళశం స్వాగతం పలుకుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, పొందర సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజాపు అప్పన్న, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, రామభక్త హనుమాన్ కమిటీ చైర్మన్ తంగుడు జోగారావు, సభ్యులు పోట్నూరు నీలం, సదాశివుని క్రిష్ణ, సర్పంచ్ రాపర్తి ఎరుకవాడు, ఎంపిటీసి రువ్వ వాసుదేవ రావు, జాయి శేషు, మారెళ్ళ అప్పలనాయుడు, సర్పంచులు అల్లు అసిరినాయుడు, ఎంపిటీసిలు పాగోటి రమణ భరద్వాజ్, నేతింటి రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి ప్రగడ గోపి, సతివాడ రామినాయుడు, అటవీశాఖ మాజీ డైరెక్టర్ బొబ్బది ఈశ్వరరావు, యువజన విభాగం కార్యదర్శి మార్పు శేఖర్ తో పాటు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ అవగాహన ర్యాలీ..



**నరసన్నపేట, జనవరి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ సత్యనారాయణ,ఎలక్షన్ డిటి శరత్ ఆధ్వర్యంలో ఓటర్ ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించారు. ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునగపాకలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**మునగపాక, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్డుపై మండల తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎస్సై పి ప్రసాదరావు, ఆధ్వర్యంలో ప్రియదర్శిని స్కూల్ విద్యార్థులతో, రెవెన్యూ సిబ్బంది, మానవహారంగా ఏర్పడి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం, ప్రతిజ్ఞ చేయించి, 18 సంవత్సరాల నుండి నా ప్రతి పౌరుడు, బాధ్యతగా, ఓటు నమోదు చేయించుకోవాలని, అలాగే ఎన్నికలలో కూడా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ భరద్వాజ్, వీఆర్వోలు, సురేష్, కే రమేష్, జయకృష్ణ, నాగేంద్ర, రాము,సాయి, పవన్, వీఆర్ఏలు శాంతి, చిన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు



**అచ్యుతాపురం, జనవరి 25, మేజరున్యూస్:** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి కె.శ్రావ్య అన్నారు. శనివారం కోనేంపాలెం గ్రామంలో అనకాపల్లి జిల్లా డీఎంహెచ్ ఆదేశాల మేరకు అగనంపూడి హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి వైద్యుల బృందంచే గ్రామస్తులకు క్యాన్సర్పై అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించారు. సుమారు 70 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. వైద్యులు లిఖిత, సిబ్బంది కళ్యాణి, అనిత, ఆశ కార్యకర్తలు పద్మావతి, వేణి, దేవు డమ్మ, స్వాతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో 16వ నేషనల్ ఓటర్స్ డే అవగాహన ర్యాలీ

- ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయండి - ఆర్డీవో వివి రమణ పిలుపు



**నర్సీపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో 16వ నేషనల్ ఓటర్స్ డే అవగాహన ర్యాలీను నర్సీపట్నం ఆర్డిఓ వీవి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ ర్యాలీలో ప్రజల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో కులం. మతం. భాష. వర్గం ప్రాంతీయ బేధాలు మరి ఏ ఇతర ప్రలోభాగం కు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని బాధ్యతగల ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా నిర్భయంగా ఓటు వేయాలని ప్రమాణం చేయించారు.. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని ఆర్డీవో వివి రమణ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు. ఉపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు మరియు అధికారులకు విజ్ఞప్తి



**అచ్యుతాపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజవర్గంలో దాసరి లక్ష్మీనారాయణ అనే వ్యక్తి స్థానిక పరిశ్రమలలో మరియు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో , ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో క్రియాశీలకంగా . వ్యవహరిస్తున్నాడు. ఈ వ్యక్తి ప్రభుత్వ అధికారకంగా నియమించిన వ్యక్తా... ఏదైనా కూటమి పార్టీ చెందిన వ్యక్తా. తెలియడం లేదు, ఈ లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ప్రభుత్వ అధికారులకు మీద మరియు స్థానిక పరిశ్రమల నందు ఉన్న ఉద్యోగుల మరియు కాంట్రాక్టర్ల మీద పూర్తి అజమాయిషి చెలాయిస్తూ, ఎలమంచిలో నియోజకవర్గంలో ఉన్న నాయకులను, కార్యకర్తలను స్థానికంగా ఉపాధి కలగనీయకుండా ఇబ్బంది పెడుతున్నాడు, కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా విశాఖ ఉత్సవంలో భాగంగా అనకాపల్లి ఉత్సవాలు కార్యక్రమాలు మొత్తం ఈ లక్ష్మీనారాయణ అనే వ్యక్తి కనుసన్నలలో సాగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఇదే వ్యక్తి ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ, అటు పరిశ్రమలలోనూ మరియు బయట చేస్తున్న కాంట్రాక్టుల విషయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులను మరియు కార్యకర్తల ఇబ్బందులకు గురిచేశాడు. అటువంటి వ్యక్తికి మన కూటమి ప్రభుత్వంలో ఎవరి అండదండలతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో తెలియడం లేదు, దీనిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి త్వరలో తీసుకువెళ్లి ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరగనుంది, ఇప్పటికైనా అధికారులు తెలుసుకొని ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను.

## గోగుల స్మారక క్రికెట్ టోర్నీ విజేతలకు ట్రోఫీ అందజేత



**కొత్తూరు, జనవరి 25, మేజర్‌న్యూస్:** స్వర్గీయ గోగుల చల్లం నాయుడు స్మారక మెగా క్రికెట్ టోర్నీ విజేత గా కొత్తూరు కు చెందిన లెవెన్ స్టార్స్ విజేత గా నిలిచింది. ద్వితీయ స్థానం లో మహాసింగి జట్టు విజయం సాధించింది. విన్నర్ లెవెన్ స్టార్స్ జట్టుకు ముప్పై వేలు రూపాయలు , రన్నర్ జట్టు కు ఇరవై వేలు నగదు ను ఏయంసి మాజీ చైర్మన్ ప్రతినిధి దేశం నేత గోగుల ప్రసాద నాయుడు అందజేశారు. తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతిఏడాది నిర్వహించి నట్లే ఈ సంవత్సరం కూడా మెగా క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ టోర్నమెంట్ కు జిల్లా వ్యాప్తంగా 60 టీమ్ లు పాల్గొన్నాయని అన్నారు. గ్రామీణ యువత క్రీడల్లో ప్రోత్సాహం కల్పించేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, టోర్నీ లో పాల్గొన్న యువత స్నేహ పూర్వకంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమైన విషయమన్నారు. ఇటువంటి టోర్నీ లు నిర్వహించడం వలన గ్రామీణ యువత ప్రతిభ వెలిక తీయవచ్చునని ప్రసాద నాయుడు అన్నారు. కార్యక్రమంలో కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, శెట్టి భానోజీరావు , బొడ్డేపల్లి ఆంజనేయులు కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో రథసప్తమి వేడుకలు



**మునగపాక, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో శ్రీ దుర్గాలమ్మ తల్లి గుడి ఆవరణలో రథసప్తమి, సూర్యనారాయణమూర్తి వేడుకలలో భాగంగా ఆదివారం అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, ఆలయ ధర్మకర్త దొడ్డి జయమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో దొడ్డి ప్రసాదు, దొడ్డి రామకృష్ణ, దొడ్డి జగదీష్, తదితరులు పాల్గొన్నారు

## నర్సీపట్నం నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా అప్పలనాయుడు

- ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక



**నర్సీపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా గొలుగొండ మండలం ఏటి గైరంపేట కు చెందిన పాము అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని జిల్లేడు పూడి నూకాంబిక ఆలయం వద్ద యలమంచిలి వేణు అధ్యక్షతన ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణి కాన బాబూరావు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు భరణి కాన రామారావు , అనకాపల్లి జిల్లా గౌరవ ఆధ్యక్షులు భరణికాన నరసింహమూర్తి , జిల్లా ప్రధాన కార్యదర్శులు సబ్బి శ్రీనివాసరావు, కరక సోమునాయుడు, నాయకులు లండా అప్పన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఈగల అప్పారావు ( బంకు అప్పారావు), ఉపాధ్యక్షుడిగా పక్కుర్తి సత్యనారాయణ ( నగరం) లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, నర్సీపట్నం మండలం అధ్యక్ష కార్యదర్శులుగా గడదాసు రాజు, బర్ల కృష్ణంరాజు, మాకవరపాలెం మండలం అధ్యక్ష కార్యదర్శులుగా మురుకుర్తి ఈశ్వరరావు, వైభోయిన నానాజీ, గొలుగొండ మండలం అధ్యక్ష కార్యదర్శులుగా, గొంప వాసు, పట్నాల సత్తిబాబు, నాతవరం మండలం అధ్యక్ష కార్యదర్శులుగా ముమ్వల నాగ సత్యనారాయణ, బంధం రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించామన్నారు, ఈ సమావేశంలో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న యాదవ సంక్షేమ సంఘం సభ్యులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలంలో నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘశీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఒమ్మి నరసింగరావు, పిల్లా వెంకటేశ్వరరావు, మురుకుర్తి చిట్టియ్య, బొట్టా నాగరాజు, కొల్లి గంగాధర్, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కృషి

**- ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, జనవరి 25, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించి రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామంలో 54.8 లక్షలతో పలు రహదారులను ఆదివారం ప్రారంభించారు. శంకుస్థాపన చెసారు. బొబ్బిలిపేట నుంచి వెదుళ్ళవలస వరకు 1.80 కోట్ల రూపాయలు నాబార్డ్ నిధులతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి రహదారుల నుంచే ప్రారంభమవుతుందని ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతాయని, రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్?కు తరలించడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొండు రమణమూర్తి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టి పి ఆర్ ప్రాజెక్ట్ చైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, టీడీపీ నాయకులు బొడ్డేపల్లి గౌరీపతి, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, అన్నెపు భాస్కరరావు, సనపల చల్లమనాయుడు, కూన రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా పింఛను పునరుద్ధరించండి



**హిరమండలం, జనవరి 25, మేజర్‌న్యూస్:** హిరమండలం మండలం భగీరథపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ కొత్తూరు రాములమ్మ (భర్త లేటు నారాయణ) కు గత 20 సంవత్సరాలు క్రితమే భర్త మరణించడంతో ఆమె వితంతు పింఛను (పెన్షన్ ఐడి నెంబర్ 10140565) పొందుతూ ఉండగా.. ఆమె కొడుకు కొత్తూరు ప్రకాష్ రావు (తండ్రి లేటు నారాయణ) కు కూడా 50 సంవత్సరాలు వయసు పూర్తి కావడంతో వృద్ధాప్య పెన్షన్ కూడా మంజూరు కావడంతో (పెన్షన్ ఐడి నెంబర్ 101865909) ఐదు సంవత్సరాలుగా పింఛను డబ్బులు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా. 2022 సంవత్సరంలో కుటుంబంలో ఒకరికే పించను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ప్రకాష్ రావు కుటుంబంలో ఇద్దరు లబ్ధిదారులు ఉండడంతో అతని తల్లికి వితంతు పించను పింఛను కొనసాగిస్తూ ప్రకాశరావుకు వృద్ధాప్య పింఛను నిలుపుదల చేశారని, తరువాత ప్రకాశరావు తల్లి 26/11/2023 తేదీన అనారోగ్య కారణంగా మరణించడంతో కొడుకు ప్రకాశరావు వృద్ధాప్య పింఛను అందుకోవడానికి అర్హుడు కావడంతో అతని పింఛను ను పునరుద్ధరించమని సంబంధిత అధికారులతో పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు, పింఛను పైనే ఆధారపడి బ్రతుకుతున్న అతని కుటుంబానికి బ్రతుకు భారమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల క్రితం రాత్రి సమయంలో మూత్ర విసర్జనకు వెళ్లే సమయంలో కాలి భాగాన పాము కాటు వేయడంతో మంచానికే పరిమితం కావడంతో ఎటువంటి జీవనోపాధి లేక అష్ట కష్టాలు పడుతున్నారని గిరిజన కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నారు, ప్రభుత్వం వారు స్పందించి తన వృద్ధాప్య పింఛను పునరుద్ధరించి మా గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# జనసంద్రమైన అరసవల్లి



**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్:** భక్తుల క్యూలైన్లు పరిశీలన, సజావుగా దర్శనం కల్పించేందుకు చర్యలు,భక్తులకు పలు సంస్థలు పులిహార, ఆహారం, పాలు, నీళ్లు పంపిణీ, వివిధ మార్గాలలో భక్తులకు స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాలు అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు అన్ని క్యూ లైన్లు కలియతిరిగి భక్తుల సజావ దర్శనమునకు చర్యలు, ఘనంగా జరిగిన రథసప్తమి ఉత్సవాలు ద్విచక్ర వాహనంపై పర్యటించి భక్తులకు మెరుగైన ఏర్పాట్లు కల్పన, దేవాలయ పరిసరాలలో కాలినడకన పర్యటించి స్వయంగా పర్యవేక్షించారు. సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు, సామాన్యుల ప్రశాంత దర్శనానికి స్వయంగా పర్యవేక్షించి విశేష కృషి చేసిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదివారం సూర్య జయంతి పర్వదినం రథసప్తమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సామాన్య భక్తులకు ప్రశాంత దర్శనానికి క్యూ లైన్ లు ద్వి చక్రవాహనం పైన, కాలినడకన స్వయంగా పర్యటించి పరిశీలించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. భక్తులకు దాతలు , సంస్థలు, వివిధ సంఘాలు ఏర్పాటుచేసిన ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ, నీళ్లు, పాలు, పులిహార, తదితర ఆహార పదార్థాలు అందజేసిన సంస్థల ప్రతినిధులను అభినందించారు . అరసవల్లి అన్ని ప్రాంతాలలో ఏర్పాటుచేసిన మెడికల్ సెంటర్లు, వికలాంగులకు చిన్న పిల్లలకు కల్పించిన సేవలు, అత్యవసర వైద్యులు, తదితర ఏర్పాట్లను స్వయంగా ఎమ్మెల్యే శంకర్ పర్యటించి పరిశీలించారు. లైన్లో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపట్టారు. ఆర్ అండ్ బి బంగ్లాదిరి హెలికాప్టర్ రైడ్ ను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి ఎమ్మెల్యే శంకర్ పర్యటించి పర్యవేక్షించారు, హెలికాప్టర్ ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేశారు. ఎక్కువమంది భక్తులు రావడంతో ఏర్పడిన ఇబ్బందులను అధిగమించేందుకు మరింత శ్రద్ధ తీసుకొని రాత్రి నుండి కంటిన్యూగా ఎమ్మెల్యే శంకర్ దగ్గరుండి పర్యవేక్షించి అవసరమైన మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి భక్తులకు ప్రశాంత దర్శనం కల్పించుటకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే కృషిని పలువురు భక్తులు ప్రశంసించారు. భక్తులకు ఆప్యాయంగా పలకరించి అభివాదం చేస్తూ చిన్న చిన్న లోటుపాట్లను సరిచేస్తూ పర్యవేక్షించారు. వివిధ సంస్థలు భక్తులకు అందించిన సహాయ సహకారాలు అందించారు. ఈసారి ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో భక్తులు రావడంతో అరసవెల్లి కిటకిటలాడింది.

# పంచధామ క్షేత్రానికి రూ.3లక్షల విరాళం



**కోటబొమ్మాళి, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నహరిశ్చంద్రపురంలో గల పంచధామ క్షేత్రంలో నిర్మితమవుతున్న ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయాలు నిర్మాణంలో భాగంగా శ్రీశైలం నమూనా ఆలయం నిర్మాణానికి నరసన్నపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బెండి ఆనందరావు, రమాభాయి దంపతులు ముందుకు వచ్చారని శ్రీ పంచధామ క్షేత్ర అభివృద్ధి సేవా సంసథాన్, ఆలయ ధర్మకర్త ఉప్పాడ కనక ప్రసాద్ తెలిపారు. శ్రీశైలం నమూనా ఆలయ నిర్మాణం కోసం రూ. 3 లకషలు విరాళం అందించారని ఆయన తెలిపారు.

# ఈనెల 29న అరకులోయకు సీఎం రాక

**- చలి ఉత్సవాలు ప్రారంభించనున్న సీఎం - ఉత్సవాల ఏర్పాట్లపై అధికార గణం దృష్టి**



ఆంధ్రా ఊటీ అంద చందాల అరకులోయకు ఈనెల 29వ తేదీ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అరకులోయ పర్యటన అధికార పూర్వకంగా ఖరారు కావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి అరకులోయలో ఆదివారం పర్యటించారు.అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, అల్లూరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ సీఎం పర్యటన,అరకు చలి ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ప్రభుత్వాధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఉత్సవాల వేదికలను,ఇతర వినోద కార్యక్రమాలకు సంబంధించిన స్థలాలను క్షుణంగా వారు పరిశీలించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ అరకులోయలో ఈనెల 30వ తేదీ శుక్రవారం నుంచి వచ్చేనెల1వ తేదీ వరకు అత్యంత వైభవంగా అరకు చలి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అరకు చలి ఉత్సవాలను గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈనెల 24 వ తేదీన విశాఖ ఉత్సవ్ ప్రారంభమైందని,విశాఖ ఉత్సవాలతో పాటు అనకాపల్లి,అరకులోయలలో కూడా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అరకులోయ పర్యటనలో మండలంలో ఏర్పాటు చేసిన హోం స్టేని సందర్శిస్తారని చెప్పారు. అలాగే ఈ ప్రాంత మౌలిక సదుపాయాల గురించి తెలుసుకుంటారని తెలిపారు. కాఫీ టూరిజం గురించి సీఎం కి వివరించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. దీనిలో కాఫీ రైతు లు గైడ్ లుగా మారి ఇక్కడి ప్రాంతాల సందర్శనకు విచ్చేసే పర్యాటకులకు కాఫీ గురించి వివరిస్తారని,కాఫీ ని ఏ విధంగా పండిస్తారు, ఏ విధంగా ఉత్పత్తి చేస్తారు తదితర విషయాల గురించి కాఫీ రైతు పర్యాటకులకు వివరించడం జరుగుతుందన్నారు. దీని గురించి ముఖ్యమంత్రికి చెప్పడం జరుగుతుందన్నారు . అదేవిధంగా గిరిజన,ఆచార సాంప్రదాయాలపైన, గిరిజన పండగల పైన ఒక సర్క్యూట్ ఏర్పాటు చేసి ఇక్కడకు వచ్చే పర్యాటకు వివరించేలా చేయవచ్చు అన్న దానిపై కూడా సీఎంకు తెలియపరచనట్లు కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా ఉత్సవాల్లో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 300 నుండి 400 మంది కళాకారుల ద్వారా ఒక గిరిజన గ్రాండ్ కార్నివాళ్లను ముఖ్యమంత్రితో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే అరకు చలి ఉత్సవాలు జరిగే ప్రధాన వేదిక వద్దకు ముఖ్యమంత్రి విచ్చేసి అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభిస్తారన్నారు. అలాగే మూడు రోజులపాటు అలరించనున్న హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్ ను సీఎం ప్రారంభిస్తారని కలెక్టర్ చెప్పారు. కాగా అరకు చలి ఉత్సవాల సందర్భంగా 9 ప్రదేశాలలో 12 కార్యక్రమాలు జరగనున్నాయని, ఈ ఉత్సవాలలో ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

# రథసప్తమి పురస్కరించుకొని మహిళలకు వస్త్రదానం అన్నదానం

**– రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి – స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తా**

**– టిడిపి నాయకులు పోతల నాయుడు వెల్లడి**



**దేవరాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:** లోకానికి కనిపించే దేవుడు సూర్య భగవానుడు అటువంటి భగవానుడికి ప్రీతికరమైన రోజు రథసప్తమి రోజున మా ఇంటి ఆడపడుచు గా భావించి ప్రతి మహిళకు, రాజకీయాలకు అతీతంగా, సేవే తన అస్తిత్వమని మరోసారి చాటుతూ, రథసప్తమి పర్వదినం సందర్భంగా ఎం. అలమండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోతల నాయుడు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి మహిళను తన ఇంటి ఆడపడుచుగా భావిస్తూ, తన సతీమణి కృష్ణవేణితో కలిసి వందలాది మందికి చీరలను స్వయంగా అందజేశారు. పవిత్ర రథసప్తమి రోజు సూర్యారాధన అనంతరం గ్రామ మహిళలను ఒకే వేదికపై సమీకరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోతల నాయుడు మాట్లాడుతూ మహిళల గౌరవం పెరిగినప్పుడే సమాజం ముందుకు సాగుతుందని, ఆడపడుచుల ఆశీస్సులే తనకు అసలైన బలం అని పేర్కొన్నారు. తన సతీమణి కృష్ణవేణి మహిళలకు చీరలు అందజేస్తూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. సేవా కార్యక్రమాల అనంతరం ఆయన తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టతనిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎం. అలమండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. గత 35 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి నిబద్ధంగా పనిచేస్తూ, అధికారంలో ఉన్నా లేకున్నా గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. గ్రామ సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వ అండతో సర్పంచ్?గా సేవ చేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల బీజేపీ అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ) మాట్లాడుతూ పోతల నాయుడు వంటి నిస్వార్థ సేవాభావం ఉన్న నాయకుడు ఈ గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేయడం అభినందనీయమని అన్నారు. కూటమి ఐక్యతతో గ్రామంలో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ఇప్పటికే ఎల్?ఈడీ లైట్ల ఏర్పాటు, మౌలిక వసతుల మెరుగుదల వంటి పనులు తన చొరవతో జరిగినట్లు నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి సహకారంతో త్వరలోనే ప్రధాన రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, అలమండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రా నరసింహా మూర్తి, సూరెడ్డి గోవింద, ఎన్. కుమార్, జురెడ్డి నానాజీ, గునూరు గోవింద, చీపురుపల్లి శివ, బొడ్డు హరి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ  కుటుంబ సభ్యులంతా ఎలమంచిలి పార్టీ కార్య లయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండా వందన కార్యక్రమం జరుగును

**– ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ప్రగడ రాజు**



**అచ్చుతాపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** తేదీ 26/01/2026 సోమవారం ఉదయం 10 గంటలకు యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద  గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా వందన కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు  పప్పల చలపతిరావు  రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు,మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని భాస్కర్ పాల్గొంటారు.కావున యలమంచిలి నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

## పూర్తి అవుతున్న మరిడిమాంబ ఆలయ నిర్మాణం

**– ఆధ్యాత్మిక సేవకు ముందుకు వస్తున్న దాతలు**



**మునగపాక, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటాడ పంచాయతీ గ్రామాలు సంయుక్తశీగా ఇక్కడి త్రిమూర్తుల ఆలయం సమీపంలో నిర్మిస్తున్న శ్రీ మరిడిమాంబ ఆలయ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.తోటాడ,గవర్ల అనకాపల్లి గ్రామ పెద్దలు ఒకే మాటపై నిలుస్తూ ఆలయ నిర్మాణంలో ఆదర్శంగా నిలిచారు.నిర్మాణంలో తమ వంతుగా సహాయాన్ని అందిస్తున్న దాతలకు గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేసారు.నిర్మాణ సమయంలో ప్రకటించిన 50 వేల సహాయశీకు గాను అప్పట్లో 25 వేలు కమిటీకి ఇవ్వగా తాజాగా మరో 25 వేలు ఇచ్చినట్లు సర్పంచ్ దొడ్డి మంగవైని కోటేశ్వరరావు తెలిపారు.గ్రామ దేవత ఆలయ నిర్మాణంలో ఇతోధికంగా సాయం అందించడానికి రెండు గ్రామాలకు చెందిన ప్రజలే కాకుండా పట్టణాలు,ఇతర జిల్లాలు,రాష్ట్రాలు,దేశాల్లో స్థిరపడిన ఆయా గ్రామాలకు చెందిన వారు ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.రానున్న ఫిబ్రవరి మాసంలో ఆలయ పునఃప్రారంభం వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వేడుకను రెండు గ్రామాల పెద్దలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అమ్మ సేవకు పునరశీకితమై మరింత మంది దాతలు ముందుకు రావాలని అన్నారు.

## చోడవరం ఎండిఓ సీతారామస్వామి సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవానికి అవార్డు



**రావికమతం, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ డిప్యూటీ ఎండియుగా పనిచేసే ప్రస్తుతం చోడవరం ఎండిఓ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్. సీతారామస్వామికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అవార్డు ప్రకటించారు. సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆయన అవార్డు తీసుకోనున్నానని  నేటి దినపత్రిక సూర్యకు ఆదివారం తెలిపారు. రావికమతం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేసిన  సీతారామస్వామికి  ఎండివోగా అదనపు బాధితులను అప్పగించారు. అధికారులు తనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా తీసుకున్న సీతారామస్వామి  మండలంలో  పారిశుధ్య కార్యక్రమాలను  సమర్ధవంతంగా చేపట్టారు. ఈయన ఎండిఓగా పనిచేసిన సమయంలో  పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పరుగులు పెట్టారు.  తుఫాన్ సమయంలో కొండపైనున్న గిరిజన గ్రామాలలోని గర్భిణీలను  మైదాన ప్రాంత ఆసుపత్రికి తరలించడంలో కీలకపాత్ర వహించారు. గిరిజన పంచాయతీలలో  పారిశుధ్యం  మెరుగుకు కృషి చేశారు. పిజిఆర్ఎస్, ఐ వి ఆర్ ఎస్  ఫిర్యాదులపై తక్షణం స్పందించి సంబంధిత ఫిర్యాదులు పరిష్కారానికి శక్తివంతులు లేకుండా శ్రమించారు. పారిశుధ్య పనుల్లో స్వయంగా పాల్గొనడం, త్రాగునీటి పథకాలు క్లోరినేషన్ పరులు స్వయంగా తానే ట్యాంకలో దిగి శుభ్రం చేయడం ఈయన ప్రత్యేకత. వీటన్నిటినీ గుర్తించిన జిల్లా అధికారులు వెంకట తంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు ప్రకటించారు.

## ఘనంగా మామిడిపల్లిలో మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం



**దేవరాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 5 గంటల నుంచి అమ్మవారి ఆలయం వద్ద  ధూప,దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీ పంచాద సింహాచలం నాయుడు, స్థానిక సర్పంచ్ కర్రీ సూరి నాయుడు, విశాఖపట్నం కి చెందిన సువారి సింహాచలం కవిత దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి జిల్లాస్థాయి ఎడ్ల పరుగుల ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ. 15 వేలు, రూ. 10 వేలు, రూ 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, 2 వేలు రూపాయలు చొప్పున బహుమతులు అందించారు. అంతకుముందు అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన జరిగింది. అదే విధంగా సాయంత్రం నాలుగు గంటల నుండి క్రికెట్ టోర్నమెంట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. రాత్రికి డ్యాన్స్ హంగామా తో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు  జరిగాయి.

## సిరివెన్నెల అనకాపల్లికి చెందడం మనకు అందరికీ గర్వకారణం

**– సిరివెన్నెల విగ్రహం ఆవిష్కరణ సభలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల**



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్ న్యూస్: సిరివెన్నెల అనకాపల్లికి చెందడం మన గందరికి గర్వకారణమని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు.తానా సాహిత్య విభాగం – తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో మరియు అనకాపల్లి సిరివెన్నెల కళాపీఠం ఆధ్వర్యంలో అనకాపల్లి, గాంధీనగర్,  వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ  అధ్యక్షతన ఆదివారం  ప్రముఖ సినీ గీత రచయిత పద్మశ్రీ సిరివెన్నెల (చెంబోలు) సీతారామశాస్త్రి కాంస్య విగ్రహవిష్కరణ ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేతుల మీదగా మరియు సిరివెన్నెల సీతారామరాజు  కుటుంబ సభ్యుల మధ్య  విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. అనంతరం పెంటకోట కన్వెన్షన్ లో శాసనసభ్యులు  కొణతాల రామకృష్ణ  అధ్యక్షతన  సిరివెన్నెల సీతారామశాస్త్రి మహోత్సవ సభ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి  రామకృష్ణ  మాట్లాడుతూ రథసప్తమి రోజున అనకాపల్లి లో పుట్టి అనకాపల్లిలో పెరిగి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఒక సాహిత్య వేత్తగా ఒక గేయ  రచయితగా అనకాపల్లి గౌరవాన్ని తీసుకొచ్చిన   సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి విగ్రహ ఆవిష్కరణ ఆయన పుట్టిన ప్రాంతంలో ఆయన తిరిగి ప్రాంతంలో గాంధీనగర్ లో ఏర్పాటు చేయడం ఆ విగ్రహ ఆవిష్కరణకు సిరివెన్నెల సీతారామశాస్త్రి  అల్లుడు మంచి అభిమాని అయిన ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్   రావడం వారు  చేతుల మీద పద్మశ్రీ అవార్డు గ్రహీత సిరివెన్నెల సీతారామరాజు  విగ్రహ ఆవిష్కరణ జరగడం గొప్ప విషయం అని,వెన్నెల సీతారామశాస్త్రి కళాపేట ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఒక అవార్డు ఇవ్వాలని  ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని మొదలు మొదలుపెట్టారని, ఈ ఏడేది విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం  కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు తానా ప్రపంచ సాహిత్య వేదిక  సహకారం అందించారని అన్నారు. అనంతరం త్రివిక్రమ శ్రీనివాస ని మరియు శాస్త్రి  కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు.

## ఇంటింటి కొళాయి పథకం ప్రారంభించిన కలమట



**కొత్తూరు, జనవరి 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మాతల గ్రామం లో ఇంటింటి కి మంచినీరు పథకం ను మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, ఆయన సతీమణి మాతల ఎంపిటిసి ఇందిర ఆదివారం ప్రారంభించారు. ఈ పథకానికి జిల్లాపరిషత్, మండల పరిషత్ లు నిధులు మంజూరు చేసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలమట మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దని అన్నారు. వచ్చే వేసవి కాలంలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం లో కుద్దిగాం సర్పంచ్ నెల్లి అచ్చుతరావు రిగేటి మోహనరావు, ఎంపిటిసి కలమట ఇందిర గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత ఓటు నమోదు చేసుకోవాలి




**మెళియాపుట్టి, జనవరి 25, మేజర్‌న్యూస్:** యువత ప్రజా స్వామ్యానికి పునాది అని ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ అన్నారు. ఆదివారం మెళియాపుట్టి మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అధికారులు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఓటరుగా నమోదు చేసుకుని, ఓటు విలువను గుర్తించి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ఉన్నవారు నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెడదామన్నారు .18 సంవత్సరాలు నిండినవారు ఆధార్ కార్డు జిరాక్స్, వయసు ధ్రువీకరణ పత్రము పాటు ఫోటో తో దరఖాస్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ ఎస్ దేవేంద్రరావు, హౌసింగ్ ఏఈ గణేష్, ఆర్ ఐ.ఆశ, అధికారులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 12 లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులు



**మెళియాపుట్టి, జనవరి 25, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలములో రట్టిని గ్రామంలో 12 లక్షల రూపాయలతో అమ్మవారికి గుడి వరకు సీసీ రోడ్డు పనులకు ఏఎంసీ డైరెక్టర్ చింతల్ ప్రశాంత్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ లో గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు అమ్మవారి గుడికి రోడ్డు కావాలని ప్రజలు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఎంజిఆర్ సీసీ రోడ్డు కొరకు నిధులు మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రట్టిని మాజీ సర్పంచ్ రవీందర్ నాథ్ జెన్న,ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, సంజయ్, సింహాచలం, దలయ్య, జగ్గారావు, శ్రీను,ధర్మారావు, షణ్ముఖరావు, వెంకట్, శంకర్ మున్నా అజిత్, రమేష్, శివాజీ,రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు

**- రాజ్యాంగం దేశానికి పెద్దదిక్కు - దేశ పవిత్రగ్రంథం రాజ్యాంగం - ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా)**



**పలాస, జనవరి 25, మేజర్ న్యూస్:** దేశ ప్రజల అత్యున్నత గౌరవపవిత్ర గ్రంథం భారత రాజ్యాంగమని,దాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించవలసిన అవసరం ఉందని ప్రముఖ న్యాయవాది,సామాజిక వేత్త దువ్వాడ శ్రీధర్ (బాబా) అన్నారు. ఆదివారం పలాసలో రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఆయన తన నివాసం వద్ద మాట్లాడుతూ,భారత రాజ్యాంగం అందరికీ సమానమైన హక్కులు కల్పించిందని,రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లవలసిన బాధ్యత విద్యావంతులైన యువతపై ఉందన్నారు.1950 జనవరి 26 నుంచి అంబేద్కర్ రచించిన,మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత భారతదేశాన్ని సర్వసత్తాక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యం గా అవతరించిన రోజును ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని దువ్వాడ శ్రీధర్ స్పష్టం చేశారు.రాజ్యాంగం నీడలోనే దేశానికి రక్షణ,అభివృద్ధి,సంక్షేమం ముందుకు సాగుతున్నాయి అన్నారు.సామాన్యుడి నుంచి అత్యంత సంపన్నుడి వరకు అందరూ సమానం అన్న స్ఫూర్తి భావన ను కలిగించే గొప్ప కావ్యం భారత రాజ్యాంగం అన్నారు.నేడు అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులకు గౌరవం రాజ్యాంగం పరిధిలోనిదేనని,ముఖ్యంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి భారత రాజ్యాంగమే పునాది అన్నారు.రాజ్యాంగ ప్రవేశికలో పొందు పరచబడిన దానికి ప్రధాన ఆదర్శాలైన స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వాన్ని గ్రహించడం,మన గంభీరమైన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవడానికి గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా అవసరం అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు రిపబ్లిక్ డే నాడు ప్రతిజ్ఞ చేయాలన్నారు.

## ఘనంగా తిలక్ జన్మదిన వేడుకలు



**నందిగాం, జనవరి 25, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ జన్మదిన వేడుకలు ఆదివారం నందిగాం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగాం మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు,మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు అంతా కలిసి సుబ్బమ్మపేట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్దకు చేరుకొని దేవాలయంలో తిలక్ పేరున అభిషేకం పూజలు చేయించారు. రాబోయే రోజుల్లో ప్రజల అభిమానంతో తిలక్ గారు ప్రజా సేవకు పునరంకితం కావాలని దీనికి భగవంతుడు తిలక్ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగజేయాలని కోరుతూ అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగాం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## అడవి నారాయణవలసలో భారీ అన్నదానం..

**- హిందూ ఆధ్యాత్మిక వారి గ్రామ ప్రత్యేకత..**



**నరసన్నపేట, జనవరి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం అడవి నారాయణవలస గ్రామంలో రథసప్తమి పురస్కరించుకొని భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అడవి నారాయణ వలస అభయాంజనేయ భజన బృందం ఆధ్వర్యంలో సూర్యనారాయణ స్వామి విగ్రహ 5వ వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకొని 30 రోజులపాటు 30 గ్రామాల్లో అడవి నారాయణ వలస భజన బృందం ఆధ్వర్యంలో మేలుకొలుపు ఉత్సవాలు నిర్వహించి, భక్తుల నుంచి సేకరించిన బియ్యము, డబ్బులు ఇతర ఆహార పదార్థాలు ఈ అన్నదాన కార్యక్రమంలో వినియోగించి, భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. హిందూ సాంప్రదాయక అలవాట్లకు ఆచారాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, గ్రామంలో ఆధ్యాత్మిక ప్రశాంతత నెలకొల్పడంలో భజన బృందం కృషి అనిర్వచనీయమైనది. ధనుర్మాస మేలుకొలుపులు, సాంప్రదాయ భజన కార్యక్రమాలతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు భజన బృందం నిర్వాహకులు నీటి సంఘం అధ్యక్షులు శిమ్మ లక్ష్మణరావు తెలియజేశారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగా కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, దూకులపాడు సర్పంచ్ అల్లు అసిరినాయుడు, గొట్టిపల్లి సర్పంచ్ అవ్వ రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు పాగోటి అప్పలనాయుడు, ఇతర గ్రామ పెద్దలు భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

# అరసవల్లిలో వైభవంగా రథసప్తమి వేడుకలు

**- దిగ్విజయంగా ముగిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి జయంతి వేడుకలు - భక్తజన సంతృప్తే లక్ష్యం... మూడు నెలల అధికారుల కృషికి సత్ఫలితం - జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు**



**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, ప్రత్యక్ష నారాయణుడైన అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి జయంతి ,'రథసప్తమి' వేడుకలు ఈ ఏడాది అత్యంత వైభవోపేతంగా, కన్నులపండువగా జరిగాయని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన ఈ మహోత్సవాలకు ఆదివారం , సప్తమి కావడంతో సెలవు దినం తోడవడంతో లక్షలాది భక్తులు అరసవల్లికి తరలివచ్చారని మంత్రి పేర్కొన్నారు. 'ఆదిత్యాయ నమః' నామస్మరణతో క్షేత్రమంతా పులకించిపోయిందన్నారు.జిల్లా యంత్రాంగం మూడు నెలలుగా చేసిన నిరంతర, సమన్వయ కృషి సత్ఫలితాలను ఇచ్చిందని, ఏర్పాట్లపై భక్తజనం వ్యక్తం చేసిన సంతృప్తే ఇందుకు నిదర్శనమని మంత్రి తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యత లభించిందని, అరగంటలోనే దర్శనం పూర్తవడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేయడం హర్షణీయమన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎప్పటికప్పుడు రద్దీని అంచనా వేసి తీసుకున్న చర్యలు అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, నగరపాలక, ఆరోగ్య శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. భక్తుల సౌకర్యార్థం సేవలందించిన వివిధ స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయమని, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది రథసప్తమి వేడుకలకు కాని వినీ రీతిలో రెండు లక్షల మందికి పైగా భక్తులు వచ్చి స్వామి దర్శించుకున్న ట్లు అధికారులు తెలిపారని పేర్కొన్నారు.అరసవల్లి ఆదిత్యుని సన్నిధిలో ఈ రథసప్తమి ఒక మధుర స్మృతిగా నిలిచిపోయిందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

## 18 ఏళ్ళు నిండిన ప్రతి భారతీయుడు ఓటరు గా నమోదు అవ్వాలి

### : తాసిల్దార్ అంబేద్కర్



**రావికమతం, జనవరి 25, మేజర్‌న్యూస్:** 18 ఏళ్ళు నిండిన ప్రతి భారతీయుడు వాటర్ గా నమోదు అవ్వాలని తాసిల్దార్ అంబేద్కర్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. స్థానిక నాలుగు రోడ్లు కూడా మానవారంగా ఏర్పడి ఓటర్ గా నమోదు అవుతామని పలువురిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో హెచ్ డి టి జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కబాడీ ఆటలో గాయపడిన నాయుడుకు ఆర్థిక సాయం



**దేవరాపల్లి, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని ఈనెల 23న సీతంపేట మరిడిమాంబ తీర్థ మహోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ ఆటను తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకుల్లో సీతంపేట గ్రామానికి చెందిన చొక్కాకుల నాయుడు పై ఆటగాళ్లు ఒక్కసారిగా పడడంతో అతడి కుడికాలు విరిగింది. నాయుడుకు సీతంపేట గ్రామం తరపున రూ.10వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ విషయంపై స్పందించిన నాగయ్యపేట పంచాయితీ సర్పంచ్ కర్రి పుష్ప, దేముడు బాబు దంపతులు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న నాయుడుకు రూ. 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నాయుడు భార్య రాజులమ్మకు అందజేశారు. నాయుడు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. నాయుడు కోలుకునేంతవరకు తమ సహకారం ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు కర్రీ నాయుడు, వంటకు శ్రీను తదితరులు తెలిపారు.

## లరక్తదాన శిబిరం లో యువత పాల్గొనాలి

**రావికమతం, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్లో రిపబ్లిక్ డే సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో పాటు పరిసర గ్రామాల యువకులు ఈ శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేయాలని రావికమతం యూత్ కోరుతుంది. ప్రమాద స్థితిలో ఉన్న జీవికి రక్తదానం పునర్జన్మ ఇస్తుందని పలువురు యువకులు నేటి దినపత్రిక సూర్యకు తెలిపారు. రక్తదానం చేసిన దాతలకు ఒక సంవత్సరం చెల్లుబాటులో ఉండే విధంగా అవసరమైన రక్తాన్ని ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని యూత్ సభ్యులు తెలిపారు.

# అక్రమ గంజాయి పై పెందుర్తి పోలీసుల ఉక్కుపాదం

- అంతర్రాష్ట్ర గంజాయి రవాణా పై వేట
- 7 ప్యాకెట్లు లో 8.29 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు
- ఇద్దరిని అరెస్టు చేసిన రిమాండ్ కు తరలింపు



**పెందుర్తి, జనవరి 25, మేజర్‌న్యూస్:** విశాఖలో అక్రమ మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు చేపడుతున్న కఠిన చర్యలు మరోసారి ఫలితాన్నిచ్చాయి. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాలతో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన విశేష తనిఖీలలో 8.292 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకుని, ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో,ఎస్సై స్వామినాయుడు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.పక్క సమాచారంతో, పెందుర్తి రైల్వే స్టేషన్ ఎదురుగా, పెందుర్తి జంక్షన్?కు వెళ్లే రహదారిపై గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.నిందితులు ఖోరా గోవింద (27) కొరాపుట్ జిల్లా, ఒడిశా గెమ్మిల్లి శ్రీను (24) అల్లూరి సీతారామరాజు జిల్లా గా పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుండి మొత్తం 07 ప్యాకెట్లలో ఉన్న 8.292 కిలోల గంజాయితో పాటు 02 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో, ఒడిశా రాష్ట్రం నుండి గంజాయిని అక్రమంగా రవాణా చేసి, విశాఖపట్నం నగరంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నగరంలో యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా, అక్రమ గంజాయి రవాణాపై పెందుర్తి పోలీసులు ఇకపై కూడా కఠిన చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

## గౌరీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను దర్శించుకున్న ఎంవిఆర్ కుటుంబ సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర కే ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా ఉత్సవ మూర్తుల రథయాత్రను పట్టణ పురవీధులలో ఊరేగింపు గావించారు. దీనిలో భాగంగా స్థానిక నర్సింగరావుపేటలోని గల ఎం.వి.ఆర్ స్వగృహం నకు విచ్చేసిన రథాన్ని ఎం వి ఆర్ కుటుంబ సభ్యులు ఆదివారం నాడు దర్శించుకున్నారు. ఈ మేరకు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్) సతీమణి సూర్యకుమారి ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. ఇంటిలో తయారుచేసిన పిండివంటలను నైవేద్యంగా అమ్మవారికి సమర్పించారు. అందరినీ చల్లగా చూసి కాపాడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. తదనంతరం రథంలోని ఉత్సవ మూర్తులను నిమజ్జనం కొరకు కమిటీ సభ్యులు తీసుకువెళ్లారు.

## భక్తాంజనేయ దర్శనానికి బారులు తిరిన భక్తులు



**రావికమతం, జనవరి 25, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ భక్తాంజనేయ 42 వార్షికోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది . తెల్లవారుజామున ఆంజనేయ స్వామి మాలలు ధరించిన భక్తులు తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ గా తరలివచ్చారు వీరికి అవసరమైన సౌకర్యాలను ఉత్సవ కమిటీ సమకూర్చింది. సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సవంగా జరిగేయి . ఈ పోటీలను చూసేందుకు సమీప ప్రాంత ప్రజలు భారీగా తరలివచ్చారు. రాత్రికి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరిగా జరిగాయి.

## ఆరుగురు ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ అవార్డులు



**రావికమతం, జనవరి 25, మేజర్‌న్యూస్:** రావికమతం మండలంలో ఉత్తమ సేవలు అందించిన ఆరుగురు ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ అవార్డులను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రస్తుతం చోడవరం మండలం ఎండిఓగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్ సీతారామస్వామి, ఉపాధి పథక ఏపీవో చిన్నారావు, చీమలపాడు విద్యుత్ శాఖ లైన్మెన్ గణేష్, తట్టబంద సచివాలయ మహిళా పోలీస్ పావని, రావికమతం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వరప్రసాద్, రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్టులో మంగళాపురం అంగన్వాడి కేంద్ర హెల్పర్ పార్వతి దేవి లకు ఎక్కడ తత్ర దినోత్సవ సందర్భంగా అవార్డులు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆదివారం మీరు అవార్డులు తీసుకొనున్నారు.

## నేటి పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో నేడుగణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారిక వేడుకలు మరియు జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నందున, కలెక్టర్ వారి కార్యాలయములో ప్రతి సోమవారం సాధారణంగా నిర్వహించబడే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు 26వ తేదీన తాత్కాలికంగా నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలియజేశారు. కావున పై విషయమును జిల్లా ప్రజలు గమనించవలసినదిగా కోరారు.

## రామవరం లో రక్తదానం విజయవంతం



**ఆనందపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం రామవరం గ్రామంలో ఆర్.ఎం.పి. లోగిస గణేష్ క్లినిక్ వద్ద మెగా ఉచిత మెడికల్ మరియు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మంది రక్తదానం చేశారు. 300 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసీ గోలగాని కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా అవసరమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతి హాస్పిటల్?కు చెందిన డాక్టర్ భారతి (జనరల్,న్యూరో ఫిజిషియన్), డాక్టర్ ఎస్. లక్ష్మీ (హీమటాలజీ)తో పాటు వెంకట్రావు, జయరావు, కాళికుమార్ వైద్య సేవలు అందించారు. రామవరం గ్రామ నాయకులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ఆనందపురం, జనవరి 25, మేజర్‌న్యూస్:** గొట్టిపల్లి శ్రీ సీతారామ తీర్థ మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంటును స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గొట్టిపల్లి క్రీడలకు ఎంతో ప్రసిద్ధి అని శ్రీ సీతారామ తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని గత 26 ఏళ్లుగా వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్లను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ టోర్నమెంట్లో నియోజవర్గం నుండి 38 టీములు పాల్గొనగా విన్నర్ ప్రైజ్ గా 15 వేలు నగదు బహుమతిని తాను అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రన్నర్ ప్రైజ్ గా 10 వేలు నగదు బహుమతిని బిస్లరీ డిస్ట్రిబ్యూటర్ చిప్పాడ శ్రీను, ట్రోఫీలన్నిటిని తోరోతు శ్రీను( దేవా) అందించనున్నారని ఆయన వివరించారు. ఈనెల 29,30 తేదీల్లో జరగనున్న తీర్థ మహోత్సవంలో స్టేజ్ పై ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ దబ్బీరు విజయ్ కుమార్, స్పాన్సర్లు చిప్పాడ శ్రీను, తోరోతు శీను (దేవా ), తోరోతు నాగరాజు,పీడీలు బుత్తల సత్యం, రాము, ఆర్గనైజర్లు కోరాడ గణేష్, గంటా వినోద్, కాశీ, సాయి, వాసు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలి



**అక్కయ్యపాలెం, జనవరి 25, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని విశాఖ ద్వారక నగర్ లోని ఎంఎస్?ఎంఈ (మీవీజు) ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ 'సారథి ఫైనాన్స్' ఆధ్వర్యంలో రక్తదానముకు పిలుపునిచ్చారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలపై (మీవీజు) దృష్టి సారించే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (బీఎఫ్‌ఐ) 'సారథి ఫైనాన్స్' ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సామాజిక బాధ్యతతో కూడిన రక్తదాన శిబిరం నిర్వహించబడింది. సంస్థ చేపట్టిన దేశవ్యాప్త సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు చాలా మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చన్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చన్నారు. దాదాపు 10 లీటర్ల రక్తాన్ని సేకరించి, స్థానిక ఆసుపత్రుల అవసరాల కోసం మరియు రక్త నిల్వల కొరతను తీర్చడానికి అందజేశారు. స్థానిక ఆరోగ్య వ్యవస్థలకు మద్దతుగా సారథి ఫైనాన్స్ దేశవ్యాప్తంగా ఆరు వేర్వేరు నగరాల్లో ఇటువంటి డ్రైవ్ లను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, కస్టమర్లు, భాగస్వాములు మరియు స్థానిక నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సారథి ఫైనాన్స్ ప్రధానంగా ఎంఎస్ ఎంఈల జీవనోపాధిని, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, ఈ చొరవ ద్వారా ఆర్థిక సేవలకు అతీతంగా సమాజ శ్రేయస్సు పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకుంది. స్థానిక ప్రజల నుండి లభించిన స్పందన పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణ మరియు ప్రత్యక్ష ప్రభావం చూపే ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రజలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ శిబిరం నిరూపించింది. తమ ఎంఎస్ ఎంఈ నెట్‌వర్క్ తో పాటు, ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన పనుల ద్వారా పటిష్టమైన స్థానిక సమాజాల నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సారథి ఫైనాన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

## వైభవంగా రాచపోలమాంబ తిరువీధి మహోత్సవం



**అక్కయ్యపాలెం, జనవరి 25, మేజర్‌న్యూస్:** నేడు అమ్మవారి 22వ పరస అల్లిపురం గ్రామదేవత శ్రీ రాచపోలమాంబ అమ్మవారి తిరువీధి మహోత్సవాన్ని ఆదివారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు రాచపోలమాంబ అమ్మవారిని దర్శించుకుని తరించారు. బౌదార రోడ్డు, గోకుల్ థియేటర్ సమీపంలోని ఉన్న శ్రీ రాచపోలమాంబ ఆలయం వద్ద ప్రారంభమైన ఈ తిరువీధి మహోత్సవంలో స్థానిక మహిళలు, భక్తుల కోలాహలం మధ్య, మేళ తాళాలు, డప్పు వాయిద్యాల మధ్య పిండి వంటలు, బిందెలతో నీళ్లు తీసుకువెళ్లి మిరపకాయల వీధిలోని కొలువుదీరిన పరదేశమ్మకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ ధనశక్తి దుర్గాదేవి ఆలయ ధర్మకర్త రవిభవాని అమ్మవారి ఘటాన్ని నెత్తిన పెట్టుకొని తిరువీధుల్లో కలియ తిరిగారు. జై శ్రీరామ్ కోలాట బృందం చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, రైజింగ్ గైన్ అసోసియేషన్ సభ్యులు హాజరై కార్యక్రమంలో పలుపంచుకున్నారు. సోమవారం అమ్మవారి 22వ పరస సందర్భంగా అమ్మవారికి వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు జరుగుతాయని, ప్రసాద వితరణ, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసినట్టు ఆలయ కార్యవర్గ సభ్యులు వెల్లడించారు.

## కొత్తగా నిర్మించిన 3వ లైన్ ను సీఆర్ఎస్ తనిఖీ



**విశాఖ సిటీ, జనవరి 25, మేజర్‌న్యూస్:** సౌత్ ఈస్టర్న్ సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ బ్రిజేష్ కుమార్ మిశ్రా, ఆదివారం లద్దా జిమిడిపేట స్టేషన్ల మధ్య కొత్తగా నిర్మించిన 3వ లైన్?ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ 7.181 కిలోమీటర్ల మార్గం ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్ లో భాగమైన టిట్లాగఢ్-విజయనగరం 3వ లైన్ ప్రాజెక్ట్ లో ఒక భాగం. సీఆర్ఎస్ తో పాటు వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అంకుష్ కుమార్ గుప్తా ఆర్‌వీఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ వి ఆర్ నాయుడు చీఫ్ బ్రిడ్జ్ ఇంజనీర్ అశోక్ కుమార్ చీఫ్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ --II (ప్రాజెక్ట్స్) పి పాండా ఆర్‌వీఎన్ఎల్, రైల్వేలకు చెందిన ఇతర సీనియర్ అధికారులు ఈ తనిఖీలో ఉన్నారు. ఈ సెక్షన్‌లో 60 కేజీల పట్టాలు, 25 టన్నుల యాక్సిల్ లోడ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన ఒక ప్రధాన వంతెన ఉన్నాయి. తనిఖీ విజయవంతంగా ముగిసింది, వేగ పరీక్షలు ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తయ్యాయి, దీనితో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించడానికి అనుమతి లభించింది. ఈ మైలురాయి, వాల్తేరు డివిజన్ యొక్క ఆపరేషన్స్ ట్రాఫిక్ ప్లానింగ్ బృందాలతో సన్నిహిత సమన్వయంతో నిర్మాణ సంస్థ యొక్క సివిల్ ఇంజనీరింగ్, ఆర్‌వీఎన్ఎల్, సిగ్నల్ టెలికాం ఎలక్ట్రికల్ విభాగాల అంకితభావంతో కూడిన ప్రయత్నాలుగా సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె పవన్ కుమార్ తెలిపారు.